

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 22 మే 2021 | సంపుటి : 02 | సంచిక :309 | పేజీలు : 4 | వెల : రూ 3-00

## బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం: జవహర్

అమరావతి: బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇది దళిత వ్యతిరేక బడ్జెట్ అని మాజీ మంత్రి జవహర్ విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీ సబ్ ప్లాన్‌కు కేవలం రూ.17 వేల కోట్లే కేటాయించారన్నారు. అవి బడ్జెట్‌లో అంకెలుగా ఉపయోగపడతాయి తప్ప దళితులకు ఏ మాత్రం ఉపయోగపడవని మండిపడ్డారు. జగన్ రెడ్డి తన ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలకు ఖర్చు పెట్టినన్ని డబ్బులు కూడా దళితులకు ఖర్చు చేయడం లేదన్నారు. జగన్ దళితులకు చేస్తున్న అన్యాయంపై వైసీపీలోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. గత ఏడాది ఎస్సీ సబ్ ప్లాన్‌కు కేటాయించిన రూ.14 వేల కోట్లు ఏమయ్యాయని నిలదీశారు.

# ఆయుర్వేద మందు అధ్యయనానికి సీఎం జగన్ ఆదేశం

**నెల్లూరుకు ఐసీఎంఆర్ బృందం**

**ఆయుర్వేద మందు అధ్యయనానికి ఐసీఎంఆర్ బృందం**

**ఐసీఎంఆర్ బృందాన్ని పంపాలని సీఎం జగన్ ఆదేశం**

**కరోనా కట్టడి చర్యలపై సీఎం సమీక్ష**

అమరావతి: ఆనందయ్య ఆయుర్వేద మందుపై అధ్యయనానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. నెల్లూరు ఆయుర్వేదంపై శాస్త్రీయ నిర్ధారణ చేయించాలని అధికారులను ఆయన ఆదేశించారు. నెల్లూరుకు వైద్యులు, శాస్త్రవేత్తల బృందాన్ని పంపించాలన్నారు. కరోనా నియంత్రణ, వాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. బ్లాక్ ఫంగస్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు. ఆక్సిజన్ తీసుకునేటప్పుడు వినియోగించే నీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలనే సమాచారం వస్తోందని.. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని పటిష్టమైన ప్రోటోకాల్స్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆక్సిజన్ సరఫరా పైపులు, మాస్కులు ఇవన్నీ కూడా నిర్ణీత ప్రమాణాలున్న వాటినే వినియోగించాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా బెడ్ కెపాసిటీకి అనుగుణంగా ఆక్సిజన్ జనరేటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. జనరేటర్లను ఏర్పాటు చేసుకునే ఆస్పత్రులకు 30శాతం ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ముందస్తుగానే వారికి ఇన్సెంటివ్‌లు ఇవ్వడం ద్వారా చురుగ్గా ఆక్సిజన్ జనరేటర్లను ఏర్పాటు చేసుకునేలా వారిని ప్రోత్సహించవచ్చని సీఎం అన్నారు. కనీసం నాలుగు నెలల వ్యవధిలో అన్ని ఆస్పత్రుల్లో ఆక్సిజన్ జనరేటర్లు ఏర్పాటయ్యేలా చూడాలని సీఎం సూచించారు. 50 పడకలు, అంతకన్నా ఎక్కువ ఉన్న ఆస్పత్రుల్లో కచ్చితంగా ఆక్సిజన్ జనరేటర్ ప్లాంట్లు పెట్టాలని సీఎం ఆదేశించారు. కొత్తగా 100 టన్నుల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలు పెడితే 20 శాతం ఇన్సెంటివ్ ఇస్తామని సీఎం తెలిపారు. గవర్నమెంట్ ఆస్పత్రుల్లో పిల్లల చికిత్స కోసం ఐసీయూ బెడ్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. 300 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థం పైనా దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి మహమ్మారినైనా ఎదుర్కోనేందుకు ఈ ఏర్పాట్లు ఉండాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డిమాండ్‌కు తగినట్టుగా ఆక్సిజన్ రాష్ట్రంలోనే ఉత్పత్తి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్సిజన్ తయారీలో వినియోగించే జియోలైట్ కొరతను ఎదుర్కొనేందుకు కడపలో తయారీ పరిశ్రమను త్వరలో తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రోగులకు మంచి ఆహారం, ఆస్పత్రుల్లో పారిశుద్ధం బాగుండాలని సీఎం అన్నారు. ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నాం కాబట్టి, చిన్న చిన్న విషయాల్లో ఎలాంటి కొరత లాకుండా ఉండాలన్నారు. ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రతి ఆస్పత్రి నుంచి నివేదికలు తెప్పించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. రోగులకు అసౌకర్యంగా, అపరిశుభ్ర వాతావరణం ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. రోగులకు నాణ్యమైన సేవలు అందాలని సీఎం స్పష్టం చేశారు. ఆక్సిజన్ సేకరణ, సరఫరా, నిల్వలపై సీఎం సమీక్షించారు. 2 ఆక్సిజన్ ట్రైన్లు నడుస్తున్నాయని సీఎంకు అధికారులు వివరించారు. ఈ వారంలో మరో ఆక్సిజన్ ట్రైన్ కూడా ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపారు. దీంతోపాటు భువనేశ్వర్‌కు ప్రతి రోజూ కూడా ట్యాంకర్లను ఎయిర్ లిఫ్ట్ చేస్తున్నామని అధికారులు వివరించారు. దేశంలో ఎక్కడ ఆక్సిజన్ కేటాయించినా డ్రా చేయగలుగుతున్నామని అధికారులు తెలిపారు. ఐఎస్ఓ ట్యాంకర్లను వినియోగించుకుని సమర్థవంతంగా ఆక్సిజన్ సేకరించుకోగులుగుతున్నామని అధికారులు తెలిపారు. అలాగే ఆస్పత్రుల్లో ఆక్సిజన్ వినియోగంపై ఆడిట్ చేస్తున్నామని అధికారులు వివరించారు. ఎక్కడ వృథా అవుతున్నా అప్రమత్తం చేస్తున్నామని, వృథాను అరికట్టడంపై దృష్టిపెడుతున్నామన్న అధికారులు వివరించారు. ఆక్సిజన్ సేకరణ, సరఫరా, పంపిణీ, ఆస్పత్రుల్లో వినియోగం.. వీటన్నింటినీ కూడా పూర్తిగా కంప్యూటరైజ్ చేశామని అధికారులు తెలిపారు. 9 పీఎస్ఏ యూనిట్లను పునరుద్ధరించడం ద్వారా 52.75 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లభించిందని అధికారులు తెలిపారు. మరో 5 పీఎస్ఏ యూనిట్లను పునరుద్ధరించే పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. 12 నైట్రోజన్ యూనిట్లను కూడా మార్పు చేయడం ద్వారా మరో 11.41 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అదనంగా వస్తుందన్నారు. కొత్తగా నాలుగు కంపెనీలు ఆక్సిజన్ ఉత్పత్తికి ముందుకొస్తున్నాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ఆస్పత్రులు, అలాగే రెమ్‌డెసివర్ లాంటి ఇంజక్షన్ల ఇషయంలో అక్రమాలకు పాల్పడ్డ ఆస్పత్రులపై కచ్చితంగా చర్యలు



తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇంటెలిజెన్స్ అధికారులు బుక్ చేసిన కేసులపై చర్యలుండాలని సీఎం అన్నారు. ఈ సమావేశం లో డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతమ్ సవాంగ్, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఎంటీ కృష్ణబాబు, వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనేజ్‌మెంట్, వ్యాక్సినేషన్) ఎం.రవిచంద్ర, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్,104 కాల్ సెంటర్ ఇంఛార్జ్ ఎ.బాబు, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ ఎ.మల్లికార్జున్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ వి.విజయరామరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ జువ్వాది సుబ్రమణ్యం, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.


## ఏపీ ఎన్నికల కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం




అమరావతి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఏపీ ఎన్నికల కమిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పును తమకు కావాల్సినట్టుగా ఏపీ ఎన్నికల కమిషన్ అన్వాయించుకుందని పేర్కొంది. చదవటం, అవగాహన చేసుకోవటంలో వైఫల్యం చెందారని సుప్రీంకోర్టు తీర్పును ఇలా అన్వాయించుకోవటం ఆమోదయోగ్యం కాదని తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పులో నాలుగు వారాల సమయం ఇవ్వాలని స్పష్టంగా ఉందని పేర్కొంది. చదవటం, రాయటం, ఇంగ్లీష్ భాషపై అవగాహన ఉన్న సామాన్యుడికి కూడా సుప్రీంకోర్టు తీర్పు అర్థమవుతుందని హైకోర్టు తెలిపింది. కానీ ఏపీ ఎన్నికల కమిషనర్.. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా గతంలో పనిచేశారని.. ఆమె సుప్రీంకోర్టు తీర్పును సరైన దృక్పథంలో అర్థం చేసుకోకపోవటం ఆశ్చర్యాన్ని కల్గించిందని పేర్కొంది. ఇటువంటి తరుణంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఆమె అర్హతపై ఆలోచించాల్సి వస్తుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆమె ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారని... సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఆమె వ్యవహరించారని మండిపడింది. సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఏప్రిల్ 1న ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి 10న కౌంటింగ్ ఎలా జరుపుతారని హైకోర్టు ప్రశ్నించింది. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తి విరుద్ధమని, ఇటువంటి చర్యలతో రాష్ట్రంలో ప్రజాస్వామిక విలువలు పడిపోతాయని ఏపీ హైకోర్టు పేర్కొంది.

## హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం: పవన్ కల్యాణ్

అమరావతి: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై స్పందించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యానికి, స్థానిక స్వపరిపాలనకు ఊపిరిపోసే తీర్పుగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా పంతాలకు, పట్టింపులకు పోకుండా.. తాజా నోటిఫికేషన్



జారీ చేసి ఎన్నికలు నిర్వహిం చాలని పవన్‌కల్యాణ్ సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని హైకోర్టు ఇవాళ తీర్పును వెలువరించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఈసీ నోటిఫికేషన్ లేదని హైకోర్టు పేర్కొంది. పోలింగ్‌కు నాలుగు వారాల ముందు నోటిఫికేషన్ ఇవ్వాలన్న నిబంధన పాటించలేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేవలం వారం వ్యవధిలోనే ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిందని న్యాయస్థానం పేర్కొంటూ ఈ మేరకు తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటికే ఎన్నికలు నిర్వహించామని.. కౌంటింగ్‌కు అనుమతించాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లనుంది.

# అప్రమత్తతో బ్లాక్ ఫంగస్ కు అడ్డుకట్ట

**పేషెంట్ల ఇళ్ల వద్దకే చికిత్స తీసుకెళ్తే ఆరోగ్య వ్యవస్థపై భారం తగ్గుతుంది: మోదీ**



న్యూఢిల్లీ: కొవిడ్-19 సెకండ్ వేవ్ వ్యాప్తి నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం తన పార్లమెంట్ నియోజకవర్గం వారణాసికి చెందిన డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించారు. కొవిడ్-19తో పాటు ప్రధాన సవాల్ గా ముందుకొచ్చిన బ్లాక్ ఫంగస్ నిరోధానికి ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ప్రధాని కోరారు. కరోనా మహమ్మారి సమసిపోయేవరకూ ప్రజలు సేదతీరరాదని స్పష్టం చేశారు. కొవిడ్-19పై మనం పోరాడుతుండగానే బ్లాక్ ఫంగస్ రూపంలో మరో సవాల్ ఎదురైందని దీన్ని సమర్ధంగా ఎదుర్కొనేందుకు మనం జాగ్రత్తలు పాటిస్తూ సంసిద్ధం కావాలని అన్నారు. కరోనా కట్టడిలో వారణాసి వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సేవలను ప్రధాని ప్రశంసించారు. తక్కువ సమయంలోనే నగరంలో ఆక్సిజన్ పడకలు, ఐసీయూ పడకలను పెద్ద సంఖ్యలో విస్తరించారని కొనియాడారు. పేషెంట్ల ఇళ్ల వద్దకే చికిత్సను తీసుకు వెళ్లగలిగితే ఆరోగ్య వ్యవస్థపై పడుతున్న భారం తగ్గుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ‘జహా బీమార్, వహా ఉపచార్’ అంటూ కోవిడ్ మేనేజిమెంట్‌లో కొత్త మంత్రాన్ని ఆయన సూచించారు. వారణాసిలోని వైద్యులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారంనాడు ఆయన మాట్లాడుతూ, మైక్రో మేనేజిమెంట్ జోన్లు ఏర్పాటు చేయడం, ప్రజల ఇళ్లకే మందులు పంపిణీ చేయడం చక్కటి చొరవ అని వైద్యులు, అధికారులను ప్రశంసించారు. వైద్యులు, ల్యాబ్‌లు, ఈ-మార్కెటింగ్ కంపెనీలను ఏకతాటిపైకి తెచ్చి ‘కాశి కవచ్’ పేరుతో టెలిమెడిసన్ సౌకర్యం కల్పించడం మంచి చర్య అవుతుందని అన్నారు. గ్రామాల్లో కోవిడ్ 19పై జరుపుతున్న పోరాటం ఆశా, ఏఎన్ఎం వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాని అభినందించారు. వారి సామర్థ్యాన్ని, అనుభవాలను ఆరోగ్యాధికారులు సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. కోవిడ్ సెకెండ్ వేవ్‌పై వారణాసి సమర్ధవంతంగా పోరాటం జరుపుతోందన్నారు. వారణాసిలోని పండింట్ రాజన్ మిశ్రా కోవిడ్ ఆసుపత్రి సహా వివిధ కోవిడ్ ఆసుపత్రుల పనితీరును కూడా ఈ సమాశంలో మోదీ సమీక్షించారు.

## రెవెన్యూ సంక్షోభంతోనే ప్రభుత్వం నడవాల్సి ఉంటుంది: యనమల

అమరావతి: రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి రేటు గణనీయంగా పడిపోయిందని శాసనమండలి ప్రధాన ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు తెలిపారు. మైనస్ వృద్ధిరేటులో ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు.



2020-21 సంవత్సరంలో ఆర్థికాభివృద్ధి రేటు మైనస్ 5 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర అర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. దీనివల్ల వివిధ రంగాలపై తీవ్ర ప్రభావం పడనుందని యనమల తెలిపారు. అప్పులు విపరీతంగా పెరగటం వల్ల భవిష్యత్తు పెనుభారం కానుందన్నారు. తెచ్చిన అప్పులు కట్టడానికి రానున్న రోజుల్లో లక్ష కోట్లకు పైగా అవసరం ఏర్పడుతుందన్నారు. అప్పులు తీర్చటానికే మళ్లీ అప్పులు చేయాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఇక అభివృద్ధి అనేది లేకుండా ఆర్థిక సంక్షోభం, ఆరోగ్య సంక్షోభం, రెవెన్యూ సంక్షోభంతోనే ప్రభుత్వం నడవాల్సి ఉంటుందన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవటంతో సగటు ప్రజల ఆదాయం పడిపోతోందని... ఈ దుస్థితులన్నింటికీ జగన్మోహన్ రెడ్డే కారణమని యనమల పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి భారీ నిధులిచ్చిన ఆర్బీఐ




ముంబై : కేంద్ర ప్రభుత్వానికి భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) శుక్రవారం పెద్ద మొత్తంలో నిధులను బదిలీ చేసింది. మార్చి 31తో ముగిసిన తొమ్మిది నెలల అకౌంటింగ్ పీరియడ్‌లో మిగులు నిధులు రూ.99,122 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జరిగిన ఆర్బీఐ డైరెక్టర్ల కేంద్ర బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. దేశంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను ఆర్బీఐ బోర్డు సమీక్షించినట్లు ఈ ప్రకటన పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థపై కోవిడ్-19 మహమ్మారి రెండో ప్రభంజనం వల్ల పడే ప్రతికూల ప్రభావాన్ని తగ్గించేందుకు ఆర్బీఐ ఇటీవల తీసుకున్న విధానపరమైన చర్యలు, అంతర్జాతీయ, దేశీయ సవాళ్ళ గురించి చర్చించినట్లు తెలిపింది. భారతీయ రిజర్వు బ్యాంకు అకౌంటింగ్ ఇయర్ గతంలో జూలై-జూన్ ఉండేది. ప్రస్తుతం ఏప్రిల్-మార్చికి మారింది. ఈ నేపథ్యంలో 2020 జూలై నుంచి 2021 మార్చి వరకు గల తొమ్మిది నెలల్లో ఆర్బీఐ పని తీరును ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని బోర్డు చర్చించింది. ఈ తొమ్మిది నెలల కాలానికి ఆర్బీఐ వార్షిక నివేదికను, ఖాతాలను ఆమోదించింది. ఈ తొమ్మిది నెలల కాలంలో మిగులు నిధులు రూ.99,122 కోట్లును కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు బోర్డు ఆవెూదం తెలిపింది. 5.5 శాతం కంటింజెన్సీ రిస్క్ బఫర్‌ను నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. బోర్డు సమావేశంలో ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్లు మహేశ్ కుమార్ జైన్, మైఖేల్ దేబబ్రత పాత్రా, ఎం. రాజేశ్వర్ రావు, టీఆర్ శంకర్ పాల్గొన్నారు. ఆర్బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు ఎన్ చంద్రశేఖరన్, సతీశ్ కే మరతే, ఎస్ గురుమూర్తి, రేవతి అయ్యర్, సచిన్ చతుర్వేది, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రటరీ దేబశిశ్ పాండా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనమిక్ అఫైర్స్ సెక్రటరీ అజయ్ సేత్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అంతా మన మంచికే

**రెండో టీకా ఆలస్యమైందా..**



న్యూఢిల్లీ: టీకాల సరఫరా సరిగా లేక సతమతమవుతున్న ప్రభుత్వాలకు, ఆ మాటకు వస్తే ప్రజలకు ఇది మంచివార్త. మొదటి టీకా తీసుకున్న తర్వాత రెండో టీకా జాప్యమైతే రోగనిరోధకత లేదా యాంటీబాడీస్ 20 నుంచి 300 శాతం పెరుగుతుందని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దీనివల్ల ఉభయులకూ ప్రయోజనమే. టీకాలు లేటు చేస్తున్నారనే విమర్శల నుంచి ప్రభుత్వాలు బయటపడవచ్చు. లేటయినా లేటెస్టుగా రక్షణ పొందామని ప్రజలూ తృప్తి పడవచ్చు. పైగా టీకాల మధ్య వ్యవధి పెంచడం వల్ల ఇతరులకు టీకాలు వేసే అవకాశమూ దక్కుతుంది. ఇది మరో ప్రయోజనం. సింగపూర్ విషయమే తీసుకుందాం. కొరత కారణంగా టీకాల మధ్య వ్యవధిని 3-4 వారాల నుంచి 6-8 వారాలకు పెంచింది. దీని ద్వారా ఆగస్టు నాటికి వయోజనులు అందరికి ఆగస్టు చివరినాటికి కనీసం ఒకడోసు పూర్తి చేయాలనే లక్ష్యం సాధించాలని సింగపూర్ చూస్తున్నది. ఒకటి తర్వాత ఒకటి ఇతర దేశాలు కూడా ఈ బాటనే పడుతున్నాయి. మొదటి టీకా వేసుకున్న వారికి రెండో టీకా వేసే బదులు దానిని అసలు టీకా పడనివారికి ఇవ్వడమే మంచిదని మేయో క్లినిక్ వ్యాక్సిన్ పరిశోధన బృందానికి చెందిన గ్రెగరీ పోలండ్ అన్నారు. ప్రపంచం మొత్తంగా తగలబడి పోతున్నది. వీలైనన్ని మంటలు ఆర్పడమే మంచిది అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే 2020లో టీకాల కార్యక్రమం మొదలుపెట్టినప్పుడు గడువు పెంపు వల్ల కలిగే ప్రయోజనాలపై అంతగా అవగాహన లేదు. ప్రస్తుతం అనేక అధ్యయనాలు ఈ విషయమై కొత్త డేటా అందించడంతో శాస్త్రవేత్తల్లో ధీమా పెరిగింది. ఇది అన్నిరకాల కరోనా టీకాలకు వర్తిస్తుందని అంటున్నారు. సింగపూర్, కెనడాల్లో ఈ తరహా అధ్యయనాలు జరిగాయి.

# సంపాదకీయం

శనివారం 22 మే 2021

## రాజకీయ వేత్తగా ప్రశాంత్ కిషోర్

గెలుపు గుర్రాలను ఎంచుకుని వాటికి సరైన మార్గం చూపించడంలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ దిట్ట. పార్టీల జయాపజయాలను పూర్తిగా తలకిందులు చేయడం ఎవరి వల్లాకాదు. కానీ పోటాపోటీ వాతావరణం ఉన్నప్పుడు మొగ్గు తన ఖాతాదారుకు దక్కేలా చూడగలడు. అదే సమయంలో బొటాబొటిగా నెగ్గుతుందనుకున్న పార్టీకి కచ్చితమైన ఆధిక్యం వచ్చేలా ప్రజల్లో ప్రచార హంగామా సృష్టించగలడు. వ్యూహకర్త స్థానం నుంచి తాను తప్పుకుంటున్నట్లు ప్రశాంత్ కిశోర్ ఇటీవలే ప్రకటించాడు. బెంగాల్ లో తృణమూల్ అద్భుత విజయం తర్వాత తన నిష్క్రమణను ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. ఎప్పటినుంచో పూర్తి రాజకీయ వేత్తగా మారాలనేది ఆయన ఆలోచన. సొంత రాష్ట్రమైన బిహార్ లో తనకు అనుకూలమైన పరిస్థితులు లేవు. సొంతంగా గెలవగల, గెలిపించగల నాయకత్వ సామర్థ్యం, జనాకర్షణ లేవు. తన బలాలు, బలహీనతలు స్పష్టంగా తెలుసు. అందువల్ల నాయకుడిగా మారడానికి ఏదో ఒక పార్టీని ఎంచుకోక తప్పని అనివార్యత. అదే సమయంలో తనకు తగిన ప్రాధాన్యం లభించదేమోననే అనుమానం. అందుకే తాత్కాలికంగా రాజకీయాలకూ దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్తితుల్లో మళ్లీ ప్రశాంత్ కిశోర్ పై ఒత్తిడి పెరుగుతోంది. ప్రదాని నరేంద్రమోడీ బలహీనపడుతున్న నేపథ్యంలో నిరూపితమైన వ్యూహకర్త అవసరం జాతీయ రాజకీయాలలో ఏర్పడింది. అందుకు ప్రశాంత్ కిశోర్ తగిన వ్యక్తి అని దేశంలోని చాలా పార్టీలు భావిస్తున్నాయి.ప్రశాంత్ కిశోర్ తన బాధ్యతల నుంచి తప్పుకున్నప్పటికీ , ఆయన నెలకొల్పిన ఐ ప్యాక్ తన పని తాను చేసుకుంటూ పోతోంది. దేశ రాజకీయాలు, పరిణామాలపై ఎప్పటికపుడు సర్వేలు నిర్వహిస్తూ నివేదికలు తయారు చేస్తోంది. ఇటీవలి కాలంలో ప్రధాని ఇమేజ్ దారుణంగా పడిపోయిన విషయంపై ఐ ప్యాక్ గణాంకాల సహా ఒక రిపోర్టు రెడీ చేసినట్లు తెలుస్తోంది. గతంలో సోషల్ మీడియాలో బీజేపీ, నరేంద్రమోడీ హవా కొనసాగుతుండేది. యువతరం, విద్యావర్గాల్లో ఏర్పడిన వ్యతిరేకత కారణంగా ఇప్పుడు సోషల్ మీడియాలో ఎదురుగాలి వీస్తోంది. దీనిని చానలైజ్ చేసి తీవ్రమైన వ్యతిరేక ప్రభంజనంగా మలచడానికి ఒక టూల్ కిట్ అవసరమనేది ఐ ప్యాక్ అంచనా. ఈ పరిస్థితులను గమనించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వ్యతిరేక ప్రచారానికి అడ్డుకట్ట వేసేందుకు కేసులు నమోదు చేస్తోంది. ఢిల్లీలో పోస్టర్ల కేసు ఈ తరహాలో తీసుకున్న చర్యగానే పరిగణించాలి. వ్యూహకర్తగా పనిచేయకపోయినప్పటికీ ఇంకా ప్రశాంత్ కిశోర్ గైడెన్స్ లోనే ఐ ప్యాక్ పనిచేస్తోంది. దానికి కర్త, కర్మ, క్రియ అన్నీ అతనే. నిధుల సమీకరణ మొదలు సేవలకు ఛార్జీల వరకూ అంతా పీకే ఆధ్వర్యంలోనే సాగుతోంది. తన నిష్క్రమణను ప్రకటించిన దృష్ట్యా మళ్లీ బహిరంగంగా వ్యూహకర్త పాత్ర ప్రశాంత్ కిశోర్ పోషించకపోవచ్చని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.2012 నుంచి రాజకీయ వ్యూహకర్తగా ప్రశాంత్ కిశోర్ దేశంలో ఒక ఒరవడిని సృష్టించారు. నరేంద్రమోడీ ముఖ్యమంత్రిగా ఉండగా గుజరాత్ లోనే తన తొలి ప్రయోగం చేశారు. అక్కడి శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి మంచి విజయం సాధించి పెట్టారు. తర్వాత ప్రధాని పీఠంపై మోడీ కూర్చోవడంలో కీలక భూమిక పోషించారు. నూతన ప్రచార విధానాలను ప్రవేశపెట్టారు. సోషల్ మీడియాను సమర్ధ సాధనంగా వినియోగించారు. తాజాగా ప్రతిపక్షాలకు అనుకూలమైన వాతావరణం దేశంలో ఏర్పడుతోంది. ఇటువంటి స్థితిలోనే 2013లో జాతీయ రాజకీయ వ్యూహాలను మోడీకి అనుకూలంగా పీకే మలచగలిగారు. ఇప్పుడు ప్రతిపక్షాలకు అటువంటి సాధన సంపత్తి సమకూరితే బీజేపీకి దీటైన పోటీ సాధ్యమవుతుంది. అందుకు అనుగుణంగా ప్రశాంత్ కిశోర్ను ఒప్పించే పనిని కాంగ్రెసు పార్టీ నిర్వహించాలని సీనియర్ రాజకీయ వేత్తలు కోరుకుంటున్నారు.మోడీకి ఇటీవల వివిధ ప్రతిపక్షాలు తమ అసమ్మతిని వినిపిస్తూ లేఖ రాశాయి. కాంగ్రెసుతోపాటు 15 పెద్ద పార్టీలు ఇందులో ఉన్నాయి. ఒకే ఒక అంశం ఆధారంగా అన్ని పార్టీల నేతలు ఒకే స్వరంతో స్పందించడం విపక్ష రాజకీయాల్లో కీలక పరిణామం. ఇదే ప్రాతిపదికగా చేసుకుంటూ ముందుకెళితే బీజేపీకి గడ్డు కాలం తప్పదు. అయితే వీటన్నిటిని కలిపి ఉంచేందుకు వ్యూహకర్తగా కాకుండా అనుసంధాన కర్తగా ప్రశాంత్ కిశోర్ తనదైన పాత్ర పోషిస్తారని ప్రతిపక్షాలు ఎదురుచూస్తున్నాయి. మూడు రాష్ట్రాల్లో తన అజెండాతో ప్రత్యర్థులపై తన క్లైయింట్లకు ఆదిక్యం దక్కేలా చూడగలిగారు ప్రశాంత్ కిశోర్. ఏపీలో ప్రవేశపెట్టిన వెల్ఫేర్ స్కీములకు సూత్ర ధారి అతనే. అలాగే పశ్చిమబెంగాల్ లో త్రుణమూల్ కు దూరమైన వర్గాలను తిరిగి అక్కున చేర్చుకునేందుకు అవసరమైన దిద్దుబాటు చర్యలకు ప్రశాంత్ కిశోర్ ప్రణాళికే మూల కారణం. తమిళనాడులో ఏఐఏడీఎంకేకు ప్రజల్లో వ్యతిరేకత లేకపోయినప్పటికీ డీఎంకే ఎన్నికల ప్రణాళిక మెరుగ్గా ఉండేందుకు పీకే సలహాలు పనిచేశాయి. వీటన్నిటి నేపథ్యంలో జాతీయస్తాయిలో విపక్షాలు ఒకే వేదికపైకి వచ్చి పోరాటం చేయడానికి, ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడానికి కనీస ఉమ్మడి ప్రణాళిక పీకే ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటోందని సీనియర్ రాజకీయ వేత్తలు చెబుతున్నారు. ఐ ప్యాక్ వద్ద ఇప్పటికే ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై సమగ్రమైన సమాచారం ఉంది. వాటిని మనదేశానికి ఎలా వర్తింప చేయాలనే అంశమూ సిద్ధంగానే ఉంది. ఇక ప్రశాంత్ కిశోర్ రంగంలోకి దిగి ఒక రూపమిచ్చి, ప్రతిపక్షాలను ఒకే వేదికపైకి తేవడమే మిగిలిఉంది.

# వైసీపీకి రాజు షాక్....

విజయవాడ, మే 21, (న్యూస్ పల్స్)చంద్రబాబుకూ జగన్ కి అసలు పడదు అన్న సంగతి తెలిసిందే. కానీ కొన్ని విషయాల్లో మాత్రం ఈయన్ని ఆయన ఆయన్ని ఈయన చక్కగా ఫాలో అయిపోతారు. చంద్రబాబు రాజకీయాల్లో కొన్ని కొత్త నిబంధలను ప్రవేశపెట్టారు. అవి బాగా వర్కౌట్ కావడంతో జగన్ కూడా చాలా సైలెంట్ గా వాటినే కాపీ కొడుతున్నారు అంటున్నారు. చంద్రబాబు జనాలను చాలా జాగ్రత్తగా చూస్తారు. ఎవరెన్ని నీతి కబుర్లు చెప్పినా కులం మీద వ్యామోహం ప్రతీ వారికీ ఉంటుంది. అందుకే చంద్రబాబు ఏ కులం వారిని విమర్శించాలంటే ఆ కులం వారినే ప్రయోగించి అందులో సక్సెస్ అయ్యారు. దాని వల్ల ఆ పార్టీ మీద మొత్తం కులం నుంచి వ్యతిరేకత రకుండా జాగ్రత్త పడతారు అన్న మాట.ఏపీలో క్షత్రియుల పాపులేషన్ తక్కువే కానీ రాజకీయంగా వారు బాగానే సౌండ్ చేస్తారు. విజయనగరం, విశాఖ, గోదావరి జిల్లాల్లో వారికంటూ కొన్ని సీట్లు ఉన్నాయి. ప్రతీ అసెంబ్లీలోనూ కనీసంగా అయిదుగురుకి తక్కువ కాకుండా ఎమ్మెల్యేలుగా ఉంటారు. మంత్రి పదవి కూడా వారికి కచ్చితంగా దక్కుతుంది. ఇదిలా ఉంటే రఘురామ క్రిష్ణం రాజు జగన్ తో గొడవ పెట్టుకుని ఇలా అయ్యాడు కానీ ఆయన పారిశ్రామికవేత్తగా ఉన్నారు, ధనవంతుడు కూడా. మరి అలాంటి రాజు మీద వైసీపీ నుంచి బాణాలు వేయాలంటే ఈ వైపు కూడా రాజుల సైన్యం ఉంటేనే బెటర్ అని వైసీపీ పెద్దలు భావించారేమో. అందుకే ఆ పార్టీలోని మొత్తం రాజులు నిద్ర లేచారు.క్షత్రియుడు అంటే రక్షించేవాడు అంటున్నారు విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి కె కే రాజు. ప్రజలను కాపాడాడమే సుక్షత్రియుల ధర్మం. అంతే తప్ప వారి మధ్య చిచ్చు పెట్టి రెచ్చగొట్టడం మా ఇంటా వంటా లేదు అని ఆయన అంటున్నారు. రెబెల్ ఎంపీ రఘురామ క్రిష్ణం రాజు తల్లి లాంటి పార్టీని దూషించడమే కాదు హద్దులు మీరారని కూడా ఆయన విమర్శించారు. అలాంటి రాజుకు యావత్తు క్షత్రియ సమాజం మద్దతు ఉండదంటే ఉండదు అని ఆయన ఖరాఖండీగా చెప్పేశారు. ఆయనే కాదు, విజయనగరం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, విశాఖకు చెందిన మరో మాజీ ఎమ్మెల్సీ రాజు ఇలా చాలా మంది క్షత్రియులు అంతా ఒక్క చోట చేరి రఘురామరాజుకు రామ్ రామ్ అంటూ తీర్మానమే చేసేశారు.నిజానికి వైసీపీకి

రాజులతో చిక్కులు అన్నీ ఇన్నీ కాదు. రెబెల్ ఎంపీ రెండేళ్ళుగా చేస్తున్న విమర్శలకు తోడు వైసీపీ మంత్రుల వాచాలత్వం మూలంగా కూడా పార్టీ పట్ల కొంతమంది రాజులు అలిగారు అన్న మాట ఉంది. విజయనగరం రాజావారు పూసపాటి అశోక్ గజపతిరాజు మీద దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అప్పట్లో చేసిన కామెంట్స్ తోనే ఆ వర్గం గుస్సా అయింది. ఇక రెబెల్ ఎంపీ రాజు వివాదంతో అటూ ఇటూ మాటల తూటాలు పేలాయి. ఇపుడు కథ క్లైమాక్స్ కి చేరింది. రాజు అరెస్ట్ అయ్యారు కూడా. ఈ నేపధ్యంలో రాజుల మద్దతు వైసీపీకి ఎంత వరకూ ఉంటుంది అన్నది ఒక ప్రశ్న అయితే రఘురామ కృష్ణంరాజు విషయంలో తప్పు జరిగినా ప్రభుత్వ పెద్దలు కూడా దాన్ని కెలికి మరీ చాట చేశారు అన్న మాట కూడా ఉంది. మొత్తానికి ఉత్తరాంధ్రా, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన వైసీపీ క్షత్రియులు రాజుని విమర్శిస్తున్నా వారే మొత్తం సామాజిక వర్గం కాదు కదా అన్న మాట కూడా ఉంది. చూడాలి మరి రఘురామ కృష్ణంరాజు రేపిన చిచ్చు వైసీపీకి ఎలాంటి షాక్ ఇస్తుందో.

# చంద్రబాబు కు సంఘ్ గుడ్ న్యూస్

విజయవాడ, మే 21, (న్యూస్ పల్స్ )చంద్రబాబుకు గత మూడేళ్ళుగా అంతా హాట్ హాట్ న్యూసే చెవిన పడుతోంది. 2018లో ఏ క్షణాన అయితే బీజేపీతో తెగదెంపులు చేసుకున్నారో కానీ నాటి నుంచి చంద్రబాబుతో పాటు టీడీపీ పరిస్థితి మండు వేసవే అయింది. ఇక జగన్ చేతిలో వరస ఓటములు కూడా బాబుని బాగా కృంగతీస్తున్నాయి. దాంతో వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవకపోతే పార్టీ పుట్టె మునగడం, తనకు కంపల్సరీ రిటైర్మెంట్ ఖాయమన్నది బాబుకు తెలియనిది కాదు, ఇదిలా ఉంటే చంద్రబాబు బీజేపీతో పొత్తుకు గట్టిగా ట్రై చేస్తున్న సంగతి విధితమే. అయితే అక్కడ మోడీ, అమిత్ షాల నుంచే ప్రధాన అడ్డంకి ఎదురవుతోంది అంటున్నారు.బీజేపీని నడిపిస్తున్నది ఎవరూ అంటే మోడీ అనే సమాధానం వస్తుంది. అటువంటి మోడీకేఅయిదు రాష్ట్రాలలో ఎన్నికల ఫలితాల తరువాత ఇపుడు పార్టీలో చెడ్డ రోజులు వచ్చేశాయని అంటున్నారు. వివాదాస్పద నేత, బీజేపీ ఎంపీ సుబ్రమణ్య స్వామి అయితే మోడీని పక్కన పెట్టి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కరోనా నియంత్రణ బాధ్యతలు అప్పగించాలని తాజాగా డిమాండ్ చేయడం విశేషం. ప్రధానమంత్రి ఆఫీస్ కరోనా కట్టడి విషయంలో విఫలం అయింది అని స్వామి ఘాటుగానే కామెంట్స్ చేశారు. స్వామి లేవనెత్తిన ఈ డిమాండ్ ఆషామాషీది కాదు అనే చెప్పాలి. మోడీకి ఆల్టర్నేషన్ గడ్కరీ అని ఆయన నొక్కి చెప్పడమే కాదు, ఆయన కంటే కడు సమర్ధుడు అని కూడా ఫోకస్ చేయడమే స్వామి అసలైన వ్యూహమని చెబుతున్నారు.ఇక మోడీ చరిష్మా దేశంలో బాగా కరిగిపోయిందని ఆరెస్సెస్ గట్టిగానే భావిస్తోంది అంటున్నారు. నిజానికి మోడీ పనితీరు పట్ల 2019 కి ముందే ఆరెస్సెస్ కి అసంతృప్తి ఉందని చెబుతారు. అప్పటికే పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వంటి వాటి ద్వారా బీజేపీకి అనుకూలంగా ఉండే ఒక అతి పెద్ద సెక్షన్ ని మోడీ దూరం చేశారని గుర్రు మీద ఆరెస్సెస్ ఉందని ప్రచారం జరిగింది. నాడే కేంద్ర మంత్రి గడ్కరీని ప్రధాని అభ్యర్ధిగా ప్రమోట్ చేయలని భావించారు. కానీ మోడీ తనదైన రాజకీయ మంత్రాంగంతో అ గండం తప్పించుకున్నారని చెబుతారు. అ మీదట పుల్వామా దాడుల ఎమోషన్ బాగా వర్కౌట్ అయి బీజేపీ బంపర్ విక్టరీ కొట్టిందని విశ్లేషిస్తారు. ఇపుడు చూస్తే గడ్కరీ వైపే మళ్ళీ ఆరెస్సెస్ చూస్తోంది అంటున్నారు.వచ్చే ఎన్నికల్లో మోడీ ఫేస్ తో వెళ్తే ఓట్లు రాలవని అర్ధమైన ఆరెస్సెస్ ఆలర్నేషన్ గా గడ్కరీని తెరపైకి తేవచ్చు అన్న ప్రచారం అయితే ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తోంది. అదే జరిగితే ఏపీ రాజకీయాలు కూడా పూర్తిగా మారిపోతాయి. గడ్కరీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. పైగా ఆరెస్సెస్ పెద్దలను కూడా చంద్రబాబు ఇప్పటికే మంచి చేసుకున్నారు. దాంతో మరోసారి బీజేపీతో పొత్తు చిగురించడమే కాకుండా గడ్కరీ ని ముందుంచి ఏపీలో చంద్రబాబు జగన్ ని ఢీ కొట్టేందుకు ఎక్కువగా స్కోప్ ఉంటుందని అంటున్నారు. చూడాలి మరి.

# టీడీపీలో కనిపించని నందమూరి జోష్

గుంటూరు, మే 21, (న్యూస్ పల్స్)తెలుగు వారి ఆత్మగౌరవ నినాదంతో దూకుడుగా ముందుకు వచ్చిన మహానటుడు.. ఎన్టీఆర్.. స్థాపించిన టీడీపీ.. ఇప్పుడు ఎక్కడ పరిమితం అయింది.. అంటే.. కేవలం అందరి వేళ్లూ ఏపీవైపే చూపిస్తు న్నాయి. నిజానికి ఎన్టీఆర్ ఆశయాన్ని పరిశీలిస్తే.. తెలుగువారు అంటే..కేవలం ఏపీ వారు మాత్రమే కాదు. అటు తెలంగాణ, ఇటు ఏపీలోని ప్రజలు.. తెలుగువారుగా కలసిమెలిసి ఉండాలని.. ఆత్మగౌరవంతో హక్కులు సాధించుకుని జీవించాలని ఆయన అభిలషించారు. అయితే.. రాష్ట్రం విడిపోయింది. దీనికి కారణాలు అనేకం కావొచ్చు. అయినంత మాత్రాన ఎన్టీఆర్ ఆశయం భ్రష్టుపట్టాల్సిన అవసరం లేదు. అంతలా తెలుగు ప్రజల హృదయాల్లోకి టీడీపీని ఎన్టీఆర్ తీసుకువెళ్లారు. తెలంగాణలోనూ టీడీపీ ఉండాల్సిన అవసరం ఉంది. ఆదిలో చంద్రబాబు ఇలానే ఆలోచించారు. తెలంగాణలోనూ టీడీపీ సైకిల్ తిరిగేలా ప్లాన్ చేసుకున్నారు. అయితే.. కారణాలు ఏవైనా కూడా ఆయన పార్టీని నిలబెట్టుకోలేక పోయారు. ఏపీకి మాత్రమే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన సాగర్ ఉప ఎన్నికలో కూడా టీడీపీ పోటీ చేసినా.. కనీసం 2000 ఓట్లు కూడా పడలేదని రిజల్ట్ స్పష్టం చేసింది. మరి ఇప్పుడు ఇక ఎన్టీఆర్ ఆశయం ఎలా నిలుస్తుంది? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరోవైపు.. దివంగత వైఎస్ కూడా రెండు రాష్ట్రాల్లోని ప్రజలు కలిసి మెలిసి ఉండాలనే ఆకాంక్షించారు.విడిపోతే.. ప్రమాదమని ఆయన సంకేతాలు ఇచ్చారు. అయితే.. వివిధ కారణాలతో తెలంగాణ ఏర్పడింది. దీంతో ఆయన కుమారుడు జగన్ పెట్టుకున్న పార్టీ ఏపీకే పరిమితమైంది. నిజానికి ఇక్కడ అటు ఎన్టీఆర్కు, ఇటు వైఎస్కు కూడా వీరాభిమానులు కోకొల్లలుగా ఉన్నారు. ఎన్టీఆర్ చనిపోయినా.. వైఎస్ హఠాన్మరణం చెందినా.. కూడా పెద్ద ఎత్తున ప్రజలు విలవిల్లాడిపో?యరు. ఏపీతో సమానంగా తెలంగాణలో కూడా! అయితే.. జగన్ వదిలేసిన తెలంగాణలో ఆయన సోదరి షర్మిల జండా పాతేందుకు, వైఎస్ను పట్టుకుని ప్రజల్లోకి వెళ్లేందుకు రెడీ అయ్యారు. అక్కడ కొత్త పార్టీ పెడతానని ప్రకటన చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని కూడా ప్రకటించేశారు.ఆమె పార్టీ ప్రకటనకు కూడా డేట్ ఫిక్స్ చేసుకున్నారు.అయితే.. అదే సమయంలో నందమూరి కుటుంబం ఈ మాత్రం సాహసం చేయలేక పోతోంది. చంద్రబాబు ఇక్కడ సక్సెస్ కాలేదని తెలిసినప్పటికీ.. ఎన్టీఆర్ కుటుంబం నుంచి వచ్చిన అనేక మంది నాయకులు.. లేదా హీరోలు కూడా టీడీపీని ఇక్కడ బలోపేతం చేసేందుకు ఎన్టీఆర్ ఫొటోతో రాజకీయాలు చేసేందుకు ముందుకు రాలేక పోతుండడం గమనార్హం. చంద్రబాబు తన అవసరాలకు నందమూరి ఫ్యామిలీని బయటకు లాగి వదిలి వేస్తున్నారే తప్ప నందమూరి వారసులు ఎవ్వరూ స్వతంత్ర్యంగా రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న విశ్లేషకులు ఇక నందమూరి ఫ్యామిలీ క్రేజ్, చరిత్ర గతం గతః అని? వీళ్లలో ఒక్కరు కూడా దేర్ చేసే పరిస్థితి లేదని చర్చించుకుంటున్నారు

# గద్దె ఒంటరి పోరు

విజయవాడ, మే 21, (న్యూస్ పల్స్)మంది తక్కువ ఉన్నప్పుడు ప్రత్యర్థులపై పోరాటం చేయాలంటే.. కష్టమే. పోనీ.. ఉన్నవాళ్లయినా.. చేదోడు వాదోడుగా నిలుస్తారా ? అని ఎదురు చూస్తున్నా.. ఏ ఒక్కరూ ముందుకు రాని.. అంతకుమించి కలిసి రాని పరిస్థితి ఏర్పడింది. అదే విజయవాడ తూర్పు నియోజకవర్గంలో పరిస్థితి. ఇక్కడ నుంచి జగన్ సునామీని తట్టుకుని మరీ విజయం దక్కించుకున్న కూల్ లీడర్.. గద్దె రామ్మోహన్ పరిస్థితి అడకత్తెరలో పోకగా మారింది. ఆయనకు ఎవరూ సహకరించడం లేదు. ఎవరూ ఆయనతో కలుపుగోలుగా ఉండడం లేదు. పోనీ.. ఏదో ఒకటి జరుగుతోందిలే.. ఎన్నికల దాకా వెయిట్ చేద్దాం.. అనుకుంటే.. వైసీపీ నేతల దూకుడు మామూలుగా లేదు.దీంతో తూర్పు నియోజకవర్గం వచ్చే ఎన్నికల నాటికి టీడీపీ ఖాతాలోనే ఉంటుందా ? ఉండదా ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ ఎంపీగా టీడీపీ నాయకుడు కేశినేని నాని విజయం సాధించారు. దీంతో తమకు పెద్ద ఆదరువు ఉంటుందని.. ప్రభుత్వం నుంచి నిధులు వచ్చినా రాకపోయినా.. ఎంపీలాడ్స్ నుంచి అయినా.. కొంత మేరకు పనులు చేయించుకుందా మని.. సెంట్రల్, తూర్పు నియోజకర్గాల్లో టీడీపీ నేతలు నిర్ణయించుకున్నారు. కానీ, ఎంపీగారు ఎవరికీ అందడం లేదు. తన మానాన తను పనులు చేసుకుని పోతున్నారు. ఎంపీ నాని గద్దె రామ్మోహన్ తో సహా ఎవ్వరిని పట్టించుకునే పరిస్థితి లేదు.నాని ఇప్పటకీ నగరంలో ఎక్కడా టీడీపీ నేతలను ఆయన కలుపుకొని పోవడం లేదు. ఇదిలా ఉంటే ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు. అయితే.. నియోజకవర్గం ఇంచార్జ్గా ఉన్న దేవినేని అవినాష్ పలు అభివృద్ధి పనులు చేస్తున్నారని.. తన నియోజకవర్గంలో తన ముందు.. ఈ పనులు చేస్తూ.. వైసీపీ బోర్డు పెట్టుకుంటున్నారని.. ఇది తనకు ఇబ్బందికరంగా ఉందని.. పార్టీ అధిష్టానానికి కొన్నాళ్ల కిందటే గద్దె రామ్మోహన్ లేఖ రాశారు. అంటే.. వైసీపీని నిలువరించమని.. కాదు, కనీసం ఇప్పటి నుంచైనా..టీడీపీ నేతలు కలసి వస్తే.. ముఖ్యంగా ఎంపీ నిధులు అంతో ఇంతో తనకు కేటాయిస్తే.. పనులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన పార్టీ అధిష్టానానికి చెప్పుకొచ్చారు.కానీ, ఇప్పటి వరకు దీనిపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అసలు నానికి చెప్పే పరిస్థితి కూడా లేదు. ఇక నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి కేడర్ అంతా వైసీపీలోకి జంప్ చేసేస్తున్నారు. కొందరు పార్టీలోనూ ఉంటూ వైసీపీకి సపోర్ట్ చేస్తున్నారు. ఈ ప్రభావం ఇటీవల కార్పోరేషన్ ఎన్నికల్లో స్పష్టంగా కనపడింది. పైగా వైసీపీ అధిష్టానం సైతం తూర్పు నియోజకవర్గాన్ని బాగా టార్గెట్ చేసింది. అటు అధికార పార్టీ దూకుడు, ఇటు సొంత పార్టీ నేతల సహకారం లేకపోవడంతో తను ప్రజల్లో తిరిగే పరిస్థితి లేదని కూడా గద్దె రామ్మోహన్ నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు.

## విలేఖరులకు మెడికల్ కిట్లు

ఏలూరు కరోన సమయంలో విలేఖరుల సేవలు అభినంధనియమని పలువురు కొనియాడారు. ఏలూరు మెడికల్ అసోసియోషన్ అధ్వర్యంలో మెడికల్ కిట్లును డాక్టర్ రవి కుమార్ ప్రసాద్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు చేతుల మీదుగా విలేకరులకు అందజేశారు. కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న ఏపీ అంతటి లాకౌట్ పెట్టినా పోలీసులు, డాక్టర్లు, మీడియా మిత్రులు వారి విధులను ప్రాణాలకు తెగించి నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్య అతిథులుగా ఆశ్రమ హాస్పిటల్ సూపర్నెంట్, టౌన్ సిఐ ఆది ప్రసాద్, ఏలూరు మెడికల్అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు

## జనసేనలోకి టీజీ కొడుకు

కర్నూలు, మే 21, (న్యూస్ పల్స్)టీజీ వెంకటేష్ ఫక్తు వ్యాపార వేత్త. ఆ తర్వాతే రాజకీయ నేత. ఇది అందరికీ తెలిసిందే. టీజీ వెంకటేష్ లాబీయింగ్ చేయడంలో దిట్ట. ఆయన ప్రస్తుతం బీజేపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఢిల్లీలో పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆయనకు ఎప్పటికప్పుడు తెలిసిపోయేంత నెట్ వర్క్ ఉంది. అమిత్ షా, తాను ఒకే సామాజికవర్గం అని చెప్పుకునే టీజీ వెంకటేష్ కు తన కుమారుడి రాజకీయ భవిష్యత్ పై బెంగ పట్టుకుంది.టీజీ వెంకటేష్ బీజేపీలో ఉన్నా ఆయన కుమారుడు టీజీ భరత్ తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారు. గత ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన భరత్ ఇప్పుడు ఆ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీ నుంచి పోటీ చేయాలని టీజీ భరత్ ఇప్పటి నుంచే కృషి చేస్తున్నారు. అందరి నేతలు ఎలా ఉన్నా భరత్ మాత్రం పసుపు జెండాను వదలిపెట్టలేదు.ఢిల్లీలో పార్టీ అధినాయకత్వం ఆలోచనను టీజీ వెంకటేష్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. అయితే నిన్న మొన్నటి వరకూ టీడీపీ, బీజేపీ వచ్చే ఎన్నికల్లో కలసి పోటీ చేస్తాయని టీజీ వెంకటేష్ నమ్మకంగా ఉన్నారు. అందుకే తన కుమారుడు టీడీపీలో ఉన్నా పెద్దగా అభ్యంతరం తెలపలేదు. అయితే ఢిల్లీలో పార్టీ వర్గాల నుంచి ఆయనకు అందిన సమాచారం ప్రకారం ఈ రెండు కలిసే అవకాశాలు లేవని తెలిసింది. చంద్రబాబు పట్ల ఢిల్లీ పెద్దల ఆగ్రహం తగ్గకపోవడానికే ఇందుకు కారణం.టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేస్తేనే తన కుమారుడు రాజకీయ భవిష్యత్ బాగుంటుంది. మళ్లీ టీడీపీ ఒంటరిగా పోటీ చేస్తే గెలుపు అవకాశాలు తక్కువగానే ఉంటాయని చెప్పాలి. దీంతో ఏం చేయాలన్న దానిపై టీజీ వెంకటేష్ మల్లగుల్లాలు పడుతున్నారు. చివరి వరకూ టీడీపీ, బీజేపీలు కలుస్తాయని వెయిట్ చే?సి అప్పుడు నిర్ణయం తీసుకోవచ్చని అనుకున్నా, ఢిల్లీ పెద్దలు చంద్రబాబుతో పొత్తుకు ససేమిరా అంటుండటం ఈ పెద్దాయనకు మింగుడుపడటం లేదు.

## లోకేష్, బ్రాహ్మణి...లోకల్ లో ఉంటే



విజయవాడ, మే 21, (న్యూస్ పల్స్)టీడీపీ యువ నాయకుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి గురించి సొంత పార్టీలో నేతలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. లోకేష్.. పార్టీలో దూకుడుగా ఉన్నారు. తిరుపతి ఉప ఎన్నికలో బాగానే ప్రచారం చేశారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేసుకున్నారు. యువతను సమీకరించారు. ఇటు వాగ్ధాటి పెంచారు. మరోవైపు ఫిజిక్ పరంగా చూసుకుంటే.. ఆయన సన్నబడ్డారు. డ్రస్‌లోనూ ఛేంజ్ చేశారు. ఆకర్షణీయంగా ఉన్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఇక్కడ ప్రచారం ముగియగానే.. లేదా ఇక్కడ పార్టీ కార్యక్రమాలు ముగియగానే.. ఆయన వెంటనే హైదరాబాద్ వెళ్లిపోతున్నారు.ప్రభుత్వంలో ఉన్నప్పుడు అమరావతిలోనో.. విజయవాడలోనో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. దగ్గరగా ఉండి పార్టీ కేడర్‌ను, నేతలను ముందుకు నడిపించారు. కానీ, ఇప్పుడు మాత్రం ఆయన హైదరాబాద్‌కే పరిమితమ య్యారు. కరోనా సమయంలో హైదరాబాద్‌లో ఉన్నారంటే అర్థం ఉంది. కానీ, ఇప్పుడు అత్యంత కీలకమైన సమయంలో కూడా హైదరాబాద్‌కే పరిమితం కావడం మాత్రం పార్టీలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. కరోనా సమయంలో చంద్రబాబుతో పాటు లోకేష్ కూడా హైదరాబాద్‌లోనే మకాం ఉండి అసలు ఏపీ వైపే చూడలేదు. చంద్రబాబు వయస్సు పైబడినా? యువనేతగా ఉన్న లోకేష్ కూడా ఏపీకి రాకపోవడంపై పార్టీ కేడర్లోనూ, నాయకులు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఆ తర్వాత ఏపీలో కొన్ని కార్యక్రమాల్లో పాల్గొన్న లోకేష్.. ఆ తర్వాత తిరుపతి ఉప ఎన్నికల్లో ప్రచారం చేశారు. ఇక ఇప్పుడు మళ్లీ హైదరాబాద్‌లోనే ఉంటోన్న పరిస్థితి. దీంతో పార్టీ నాయకులు ఆయన అక్కడ ఉంటే. ఇక్కడ మేం ఏం చేయాలన్నా ఇబ్బందిగా ఉందని వ్యాఖ్యానిస్తోన్న పరిస్థితి. ఈ క్రమంలో కొందరు ఎమ్మెల్యేలు, కీలక నేతలు ఖచ్చితంగా లోకేష్.. తన మకాంను ఏపీకి మార్చుకోవాల్సిన అవసరం ఉందని.. అదే సమయంలో తన సతీమణి నారా బ్రాహ్మణిని కూడా రంగంలోకి దింపాలని చెబుతున్నారు.గత ఎన్నికల సమయంలో లోకేష్ తరపున మంగళగిరిలో ప్రచారం చేసిన విషయాన్ని ఆమె వాయిస్ ధాటిని కూడా వారు చెబుతున్నారు. ఇద్దరు దంపతులు కూడా ఏపీలో మకాం వేసి ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతోపాటు.. పార్టీ నేతలను కూడా ముందుకు నడిపిస్తే.. కొత్త ఉత్సాహం పార్టీలో కనిపిస్తుందని అంటున్నారు. బ్రాహ్మణి సైతం ఏపీలో మకాం ఉంటూ పార్టీ కార్యకర్తలు / నేతలతో కాస్త టచ్‌లో ఉంటే ఇక్కడ పార్టీ కేడర్లో ఉత్సాహంతో పాటు మార్పు వస్తుందన్న ఆశలు పార్టీ కేడర్లో అయితే ఉన్నాయి. మరి లోకేష్ ఈ సూచనలు పాటిస్తారో లేదో చూడాలి.

## స్టీల్ ప్లాంట్ పై అసెంబ్లీలో తీర్మానం

**ప్రజా సంఘాల హర్షం**

విశాఖపట్నం విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరణ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ ప్రకటనకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం ప్రవేశపెట్టడం పై విశాఖ లో ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బ తీసేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నామని విశాఖలో పొలిటికల్ జేఏసీ నేతలు ప్రకటించారు. ఈ మేరకు విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పొలిటికల్ జేఏసీ నేతలు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ విషయంలో స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని జేఏసీ నేత జేటి రామారావు డిమాండ్ చేశారు.

## కల్వర్టును ఢీకొన్న కారు..నలుగురికి గాయాలు

నందిగామకృష్ణాజిల్లా నందిగామ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘటనలో ఇద్దరు గాయాపడ్డారు.వారి పరిస్థితి విషమంగా వుంది. కీసర ఇన్వెంటా కెమికల్ సమీపంలో కల్వర్టును కారు ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. గాయపడిన నలుగురిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. వారిని ముందుగా నందిగామ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ నుండి ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉన్న ఇరువురిని విజయవాడ తరలించారు. విజయవాడ నుండి హైదరాబాదు వెళ్తుండగా నిద్రమత్తు కారణంగా కల్వర్టును ఢీకొట్టినట్లు సమాచారం.

# మాచర్లలలో మారుతున్న సమీకరణాలు

గుంటూరు, మే 21, (న్యూస్ పల్స్)టీడీపీ పగ్గాలు చంద్రబాబు చేతుల్లోకి వచ్చాక అసలు టీడీపీ గెలవని నియోజకవర్గాలు చాలానే ఉన్నాయి. 1994లో ఎన్టీఆర్ ప్రభంజనంలో మాత్రమే టీడీపీ గెలిచి? ఆ తర్వాత పసుపు జెండా ఎగరకపోవడమో లేదా ఒక్కసారి ఎగరడమో జరిగిన నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది. ఇది ఎంతకు దిగజారింది అంటే చివరకు అక్కడ పార్టీ తరపున పోటీ చేసేందుకు సరైన నాయకుడు కూడా లేని దుస్థితి. ఇలాంటి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటగా ఉన్న గుంటూరు జిల్లాలోనే మూడు నాలుగు ఉన్నాయి. బాపట్ల, మాచర్ల, నరసారావుపేట, గుంటూరు తూర్పు, మంగళగిరి నియోజకవర్గాలు ఇందుకు నిదర్శనం. పల్నాడులో ఉన్న మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ చివరకు ఏ ఎన్నిక జరిగినా గెలుపు అనేది మర్చిపోయి రెండు దశాబ్దాలు దాటిపోయింది. చివరగా ఇక్కడ 1999లో మాత్రమే టీడీపీ నుంచి పోటీ చేసిన జూలకంటి దుర్గాంబ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత మాచర్ల అసెంబ్లీ స్థానంలో గెలుపు ఎలా ఉంటుందో ? టీడీపీ మర్చిపోయింది.2004, 2009, 2012 ఉప ఎన్నిక, 2014, 2019 ఎన్నికల్లో వరుస ఓటములతో కుదేలైంది. 2004లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి గెలవగా.. ఆ తర్వాత ఆయన రాజకీయ వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి నాలుగు వరుస విజయాలతో మాచర్లను తన కంచుకోట చేసుకున్నారు. కాంగ్రెస్, వైసీపీ ఏ పార్టీ అయినా , సాధారణ, ఉప ఎన్నిక అయినా గెలుపు ఆయనదే అవుతోంది. విచిత్రం ఏంటంటే పిన్నెల్లి గెలిచిన నాలుగు ఎన్నికల్లోనూ టీడీపీ నుంచి ప్రతి ఎన్నికకు ఒక్కరు చొప్పున పోటీ చేశారు. అయినా వార్ ఎప్పుడూ వన్‌సైడే అవుతోంది.2009లో బ్రహ్మానందరెడ్డి, 2012లో చిరుమామిళ్ల మధుబాబు, 2014లో చలమారెడ్డి, 2019లో అన్నపురెడ్డి అంజిరెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. ప్రతి ఎన్నికకు ఓ కొత్త ముఖాన్ని తెచ్చిపెట్టడం.. ఎన్నికల్లో వారు ఓడిపోయాక మరో నేతకు.. అది కూడా ఎన్నికల చివర్లో సీటు ఇవ్వడంతో మాచర్లలో టీడీపీ చిత్తుగా ఓడిపోతోంది. 2014లో ఇక్కడ చలమారెడ్డి ఓడిపోగా ఐదేళ్లు ఆయనే ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. గత ఎన్నికలకు ముందు యరపతినేని పట్టుబట్టి యువకుడు అయిన అంజిరెడ్డికి సీటు వ్వగా ఆయన కూడా ఓడిపోయాక అడ్రస్ లేకుండా పోయారు. ఇక తాజా స్థానిక సంస్థల ఎన్నికల్లో మాచర్ల వైసీపీ ఏకగ్రీవాలు రాష్ట్ర స్థాయిలో రికార్డులు సృష్టించాయి.మున్సిపాల్టీలో 33కు 33 వార్డులు వైసీపీ ఖాతాలో ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్‌లు కూడా నియోజకవర్గంలో అన్ని వైసీపీ ఏకగ్రీవంతో స్వీప్ చేసి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఈ రికార్డుల సంగతి ఎలా ? ఉన్నా స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి, ఆయన సోదరుడు దూకుడు చర్యలపై నియోజకవర్గంలో వ్యతిరేకత ఎక్కువే ఉందన్న టాక్ జనాల్లో వస్తోంది. దీనికి తోడు వరుసగా నాలుగు సార్లు గెలవడంతో పిన్నెల్లిపై వ్యతిరేకత ఉంది. ఈ క్రమంలోనే మాచర్ల టీడీపీని బతికించాలంటే మాజీ నేత బ్రహ్మానందరెడ్డే కరెక్ట్ అని జిల్లా పార్టీ నాయకులు ఆలోచన చేస్తుండడం ఆశ్చర్యంగా ఉంది.బ్రహ్మానందరెడ్డి మాచర్లలో వరుసగా రెండు సార్లు ఓడిపోయాకే ఆయన్ను పక్కన పెట్టారు. ఆ తర్వాత మరో నలుగురు నేతలను మార్చరు. ఇలాంటి టైంలో మళ్లీ బ్రహ్మానందరెడ్డికి మంచి పేరు ఉందని.. ఆయన్ను ఇక్కడ పెడితే సానుభూతితో గెలుస్తామని లెక్కలు వేస్తుండడం ఎవ్వరికి అంతు పట్టడం లేదు. ఇప్పటికే పిచ్చి పిచ్చి ప్రయోగాలు చేసి చేతులు కాల్చుకున్న టీడీపీ అధిష్టానం.. మరోసారి మాచర్ల విషయంలో మరో రాంగ్ స్టెప్ వేస్తుందా ? అని పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

# దేశాన్ని సాంకేతికత వైపు నడిపించిన రాజీవ్ గాంధీ

## ఘనంగా 30వ వర్ధంతి

### బిర్యానీ ప్యాకెట్లు, మాస్క్ లు పంపిణీ

రాజమహేంద్రవరం...మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశాన్ని సాంకేతిక రంగం వైపు నడిపించారని కాంగ్రెస్ నేతలు కొనియాడారు. ఆయన వేసిన సాంకేతిక బాటలోనే నేడు దేశం అభివృద్ధి బాటలో సాగుతుందన్నారు. రాజమండ్రి నగర కాంగ్రెస్, రాజమండ్రి అసెంబ్లీ కాంగ్రెస్ ల ఆధ్వర్యంలో శుక్రవారం రాజీవ్ గాంధీ 30వ వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రభుత్వ హాస్పటల్ వద్ద నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, అసెంబ్లీ ఇన్ఛార్జి బోడ వెంకట్, పిసిసి నాయకులు బెజవాడ రంగాలు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న కోవిడ్ పేషంట్ల సహాయకులకు, ఆటో డ్రైవర్లు, వీధి వ్యాపారులకు బిర్యాని, పెరుగన్నం ప్యాకెట్ లు, మాస్క్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోడ వెంకట్ మాట్లాడుతూ కోవిడ్ విజృంభిస్తున్న తరుణంలో ప్రభుత్వ వారిని ఆదుకోవడంలో వైఫల్యం చెందిందన్నారు. కరోనా రోగులకు కనీసం భోజనం కూడా అందించడం లేదన్నారు. కరోనా రోగులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యం తో కరోనా రోగులు వెంట వచ్చిన వారికి నేడు కాంగ్రెస్ పార్టీ తరపున భోజన సదుపాయం కల్పించామన్నారు. సుమారు 500 మందికి భోజనం ప్యాకెట్ లు పంపిణీ చేస్తున్నామన్నారు.కష్టకాలంలో ఉన్న వారికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ గాంధీ, నెహ్రూ కుటుంబాల నుంచి వచ్చిన రాజీవ్ గాంధీ దేశం కోసం తన ప్రాణాలను అర్పించారన్నారు. రాజీవ్ గాంధీని కోల్పోవడం దేశానికి తీవ్ర లోటన్నారు. బెజవాడ రంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి వేసిన సాంకేతిక బాటలు వల్లే నేడు ఎలక్ట్రానిక్ మీడియా, సమాచార రంగం ఇంతగా అభివృద్ధి చెందింది అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కరోనా మహమ్మారి బారిన పడి మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు పిశిపాటి రవీంద్ర శ్రీనివాస్ దంపతుల ఆత్మ శాంతికై 2 నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ శర్మ, ఇజ్జరౌతు మిజయ లక్ష్మి, శెట్టి ప్రతాప్, గట్టి నవ తారకేష్, సాయి, రవికుమార్, నందు, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రికి ఆక్సిజన్ పరికరాలు అందజేత

కడప కరోనా మహమ్మారి ప్రజల మధ్య దూరాన్ని పెంచుతోంది. సాయం చేసే మనుషులున్నా.. సాయం చేయాలనే మనసున్నా.. వైరస్ భయంతో ముందుకురాని పరిస్థితి. మందులు, ఆహారం, ఆసుపత్రి వంటి అవసరాలే కాదు చివరి మజిలీకి ఆ నలుగురు కరువైన దుస్థితి. ఈ విపత్కర పరిస్థితుల్లో కొవిడ్ రోగులను ఆదుకునేందుకు కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకొస్తున్నాయి. కీలక తరుణంలో ప్రాణవాయువును అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. కడప జిల్లా ప్రొద్దుటూరు లో మానవతా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆక్సిజన్ పరికరాలను ప్రభుత్వం ఆసుపత్రికి అందించారు.ఎన్ఆర్ఐ సహకారంతో వీటిని అందించామని ప్రతినిధులు తెలిపారు.

# కల్పవృక్ష వాహనంపై శ్రీ గోవిందరాజస్వామివారి వైభవం

తిరుపతి మే 21, తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శుక్రవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారు కల్పవృక్ష వాహనంపై కటాక్షించారు. కోవిడ్ –19 వ్యాప్తి నేపథ్యంలో ఆలయంలో ఏకాంతంగా వాహనసేవ నిర్వహించారు.ప్రకృతికి శోభను సమకూర్చేది చెట్టు. అనేక విధాలైన వృక్షాలు సృష్టిలో ఉన్నాయి. అందులో మేటి కల్పవృక్షం. ఇతర వృక్షాలు తమకు కాచిన ఫలాలను మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం వాంఛిత ఫలాలనన్నింటినీ ప్రసాదిస్తుంది. సముద్రమథనంలో సంకల్ప వృక్షంగా ఆవిర్భవించిన దేవతావృక్షం కల్పవృక్షం. స్వామివారు ఈ కల్పవృక్షాన్ని అధిరోహించి భక్తుల కోర్కెలు తీరుస్తారు. అనంతరం ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు. చందనంలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీ రాజేంద్రుడు, ఏఈవో శ్రీ రవికుమార్ రెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీ ఏ.టి.శ్రీనివాస దీక్షితులు, కంకణ బట్టార్ శ్రీ ఏ.టి. పార్థసారధి దీక్షితులు, సూపరింటెండెంట్లు శ్రీ వెంకటాద్రి, శ్రీ కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ మునీంద్రబాబు, శ్రీ కామరాజు, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన డి మహేష్ కుమార్

నందవరం నందవరం మండలం లో పోలీస్ స్టేషన్లో ఎస్సై డి మహేష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందవరం మండలం లో గ్రామ ప్రాంతాల్లో ఎప్పుడైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరోనా సమయంలో గ్రామ ప్రాంతాలలో కిరణా షాప్ లు 12 గంటలకు వరకు అనుమతి ఉంటుందని మిగతా సమయంలో ఎవరైనా షాపులు తెరిచి నా ఎడల వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు

# మీడియా సంస్థలను బెదిరించడం ప్రజాస్వామ్యానికి హాని

## గడ్డం నారాయణ రెడ్డి

నందవరం మీడియా సంస్థలను బెదిరించడం ప్రజాస్వామ్యానికి హాని చేయడమే అని తెలుగుదేశం నాయకులు గడ్డం నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి మీడియాపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం దారుణం అన్నారు. అక్రమ కేసులు పెట్టిన గళాన్ని నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగంలో 91 ఏ , ప్రకారం భావప్రకటన స్వేచ్ఛ ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుకు హక్కు అయిన అక్రిడేషన్ కార్డు ను ఇవ్వకుండా జర్నలిస్టులను ఇబ్బంది పెట్టడం కాకుండా వారి సంస్థలపైన అక్రమ కేసులు బనాయించి బెదిరించడం తగదన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులను కరోన ఫ్రాంట్ లైన్ వారియర్స్ గా గుర్తించకుండా వారిని అవమానించడం జరిగిందన్నారు ఎంతో మంది జర్నలిస్టులు కరోనా మహమ్మారి కాటుకు బలిఅయి వీరమరణం పొందారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తక్షణమే మీడియా సంస్థలపై పెట్టిన రాజద్రోహం కేసులను ఎత్తివేసి భావ ప్రకటన కు స్వేచ్ఛను ఇవ్వాలని రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు. భావ ప్రకటన స్వేచ్ఛ అంటే మీడియా మాత్రమే కాదని ప్రజలు కూడా అందులో ఉన్నారని తెలిపారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కూడా జరిగిందని ఈ ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల ప్రజల పట్ల గౌరవం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ ఆసుపత్రిగా పుంగనూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్

## - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు, మే 21పుంగనూరు నియోజకవర్గంలో కోవిడ్ బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు కమ్యునిటీ హెల్త్ సెంటర్ ను కోవిడ్ ఆసుపత్రిగా మార్చడం జరిగిందని, అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం మంత్రి జిల్లా పర్యటనలో భాగంగా పుంగనూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ట్రయేజ్ సెంటర్ ను మంత్రి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప, తంబళ్లపల్లి శాసన సభ్యులు పెద్ది రెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తో కలిసి ప్రారంబించారు. అనంతరం ఆసుపత్రిలో కోవిడ్ బాధితులకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన పడకల సామర్థ్యంను మంత్రి స్వయంగా పరిశీలించారు. వైద్య సేవలు అందించడంలో పూర్తి బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్లు (అభివృద్ధి, సంక్షేమం)

వి.వీరబ్రహ్మానీ, ఎన్.రాజశేఖర్, మదనపల్లి సబ్ కలెక్టర్ జాహ్నవి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ ఆలీమ్ బాషా, డి.ఎం.హెచ్.ఓ డా.పెంచలయ్య, డి.సి.హెచ్.ఎస్.(ఇంచార్జ) డా.అరుణకుమార్, ఎ.పి.ఎం.ఐ.డి.సి దనంజయరెడ్డి, కమ్యునిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ చిరమల, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఏకాంతంగా శ్రీ లక్ష్మీ పెనుశిల నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

## 22 నుంచి 28 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు

### ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య

నెల్లూరు నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 22 వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు.కరోనా వైరస్ విజ్రంభిస్తున్న నేపథ్యం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా వారి ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలను ఏకాంతంగా శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గోనుపల్లిలోని శ్రీ పెనుశీలస్వామి వారి ఆలయం నుంచి పెంచలకోనకు తీసుకురావడం ఆనవాయితీ.ఈ విగ్రహాలతో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.ఈ నెల 22వ తేదీ ఉదయం గోనుపల్లి నుండి ఎడ్ల బండిపై పెంచలకోనకు విగ్రహాలను తీసుకునివస్తామన్నారు.సాయంత్రం 5:45 గంటలకు శ్రీవారి అలంకార మండపంలో అంకురార్పణ,సేనాధిపతి ఉత్సవం నిర్వహిస్తామని తెలిపారు.23వ తేదీ ఉదయం 7 గంటలకు తిరుచ్చి ఉత్సవం,10:45 గంటలకు ధ్వజారోహణం,12 గంటలకు స్నాపన తిరుమంజనం,సాయంత్రం 5 గంటలకు దీపాలంకర్ణ సేవ,6 గంటలకు శేష వాహన సేవ,24న ఉదయం 8:30 గంటలకు హంసవాహన సేవ,12 గంటలకు స్నాపన తిరుమంజనం,సాయంత్రం 5 గంటలకు దీపాలంకర్ణ సేవ,6 గంటలకు బంగారు హనుమంత సేవ,25న ఉదయం 8:30 సింహవాహన సేవ,12 గంటలకు స్నాపన తిరుమంజనం,సాయంత్రం 5 గంటలకు దీపాలంకర్ణ సేవ,సాయంత్రం 6 గంటలకు బంగారు గరుడ సేవ (నృసింహ జయంతి),26న

ఉదయం 9:45 గంటలకు శ్రీవారి తిరుకల్యాణం,సాయంత్రం 5 గంటలకు తీర్చు సేవ,6 గంటలకు గజ వాహన సేవ,8 గంటలకు ఏకాంతసేవ,27న ఉదయం 7:30కి వసంతోత్సవం,8:30కి చక్రస్నానం,సాయంత్రం 6 గంటలకి అశ్వవాహన సేవ,8 గంటలకి ధ్వజావరోహణం,28వ తేదీ ఉదయం 8 గంటలకు స్వామి అమ్మవార్ల గోనుపల్లికి బయలుదేరుతారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య వివరించారు.ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులకు అనుమతి లేదని,ఏకాంతంగా అర్చకులు మాత్రమే పాల్గొంటారని ఆయన తెలిపారు.

# 2 తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి జిల్లా కేంద్రంలో ఆక్సిజన్ బ్యాంకుల ఏర్పాటు

## ట్విట్టర్ లో రామ్ చరణ్ ప్రకటన

నెల్లూరు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆక్సిజన్ సిలిండర్ల కొరతతో కరోనా బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ ప్రాణాలు కోల్పోతున్నారనే ఉద్దేశంతో "మెగాస్టార్ చిరంజీవి" 2 తెలుగు రాష్ట్రాల్లో ని ప్రతి జిల్లా కేంద్రంలో ఒకటి చొప్పున "ఆక్సిజన్ బ్యాంకు" లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తనయుడు ప్రముఖ యువ హీరో కొణిదెల రామ్ చరణ్ తన ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవి తన నటనతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించడమే కాకుండా, తెలుగు ప్రజల పట్ల తన నైతిక బాధ్యతగా 1998 వ సంవత్సరంలో బ్లడ్ బ్యాంకు, ఐ బ్యాంకు లను ఏర్పాటుచేసి, తెలుగు రాష్ట్రాల్లో ని ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. 2 తెలుగు రాష్ట్రాల జిల్లా కేంద్రాలలో పక్కా ప్రణాళికతో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసే ఆక్సిజన్ బ్యాంకులు మరో వారం రోజుల్లో కార్యరూపం దాల్చనున్నట్లు సమాచారం. కరోనా కష్టకాలంలో ఆక్సిజన్ సిలిండర్ ల కొరత తీర్చడానికి,ప్రతి జిల్లా కేంద్రంలో ఆక్సిజన్ బ్యాంకులను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన మెగాస్టార్ చిరంజీవి ఆయన తనయుడు రామ్ చరణ్ లను తెలుగు రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే ఆక్సిజన్ బ్యాంకుల నిర్వహణ స్థానికంగా మెగాస్టార్ కొణిదెల చిరంజీవి, రామ్ చరణ్ అభిమాన సంఘాల ప్రతినిధులు పర్యవేక్షిస్తారని రామ్ చరణ్ ప్రకటించారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన డి మహేష్ కుమార్

నందవరం నందవరం మండలం లో పోలీస్ స్టేషన్లో ఎస్సై డి మహేష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందవరం మండలం లో గ్రామ ప్రాంతాల్లో ఎప్పుడైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరోనా సమయంలో గ్రామ ప్రాంతాలలో కిరణా షాప్ లు 12 గంటలకు వరకు అనుమతి ఉంటుందని మిగతా సమయంలో ఎవరైనా షాపులు తెరిచి నా ఎడల వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా కర్ణాటక మధ్య గ్రామంలో విచ్చలవిడిగా అమ్ముతున్న మా దృష్టికి వస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు హెచ్చరించారు ఈ గ్రామంలో గొడవలు చిన్నపాటి గొడవలు పడితే చర్యలు తప్పవు గ్రామంలో ఈరోజు నుంచి ఎవరైనా ఆర్జి ద్వారా కంప్లైంట్ ఇచ్చిన ఎడల 24 గంటల సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు

# అచ్చెన్నకు తమ్ముళ్ల సెగ

శ్రీకాకుళం, మే 21, (న్యూస్ పల్స్)టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కేంద్రంగా అప్పుడే పార్టీలో పెదవి విరుపులు కనిపిస్తున్నాయి. "హన్నన్నా.. అచ్చెన్న వస్తే.. ఏదో జరిగిపోతుందని అనుకున్నాం. కానీ, ఏమీ జరగడం లేదు. ఉన్నది కూడా పాయేనా?" అని తమ్ముళ్ల మధ్య సైలెంట్ చర్చ నడుస్తోంది. అచ్చెన్నాయుడు పైకి మాత్రం గంభీరంగా కనిపించినా.. ప్రభుత్వాన్ని టార్గెట్ చేసే విషయంలో మాత్రం ఎక్కడా దూకుడు చూపించలేక పోతున్నారనేది నేతల వాదన. పైగా ఎక్కడా పార్టీలో ఆయన ఇప్పటి వరకు నేతలతో సంపూర్ణంగా భేటీ అయింది లేదు. నేతలతో పార్టీ పరిస్థితిపై చర్చించింది కూడా కనిపించడం లేదు.ముఖ్యంగా ప్రభుత్వాన్ని డామినేషన్ చేసేలా రాజకీయాలు చేయడంలోను, వ్యూహాలు పన్నడంలోను అచ్చెన్నాయుడు విఫలమయ్యారని అంటున్నారు పరిశీలకులు. ఇక, టీడీపీలోనూ ఇలాంటి చర్చే జరుగుతోంది. నిజానికి పార్టీ అధినేత అన్నాక.. దూకుడుగా ఉండాలి. అదే సమయంలో పార్టీ నేతలను కూడా కలుపుకొని పోవాలి. కానీ, ఇప్పటి వరకు అచ్చెన్నాయుడు ఈ తరహా ఆలోచన చేయలేక పోయారు. అదే సమయంలో ప్రభుత్వానికి కౌంటర్లు కూడా ఇవ్వలేక పోతున్నారు. తిరుపతి ప్రచార సమయంలో నారా లోకేష్‌పై చేసిన కామెంట్లు మరింతగా అచ్చెన్నాయుడు రికార్డును బద్నాం చేశాయి.పార్టీని నిలబెట్టాల్సిన నడిపించాల్సిన నాయకుడు ఇలా వ్యాఖ్యానించడం ఏంటనే వాదన పార్టీలోనే వినిపించింది. అయితే.. ఈ మొత్తానికి.. కారణం.. అచ్చెన్నాయుడుపై ఉన్న కేసులు.. నియోజకవర్గంలో చేస్తున్న కొన్ని వ్యవహారాలే కారణమని అంటున్నారు పరిశీలకులు. జగన్‌పై వ్యాఖ్యలు చేస్తే.. మళ్లీ కేసులు పెడతారేమో.. అని.. భావిస్తున్నారని.. అందుకే మౌనంగా ఉంటున్నారని.. పార్టీలో ఇప్పుడు ఊపులేదని.. తాను మాత్రం ఏం చేస్తాననే నిర్లిప్తత కూడా అచ్చెన్నాయుడులో కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు.ఇక పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులతో అచ్చెన్నాయుడు నేరుగా టచ్‌లోకి వెళ్లిపోతున్నారు. ఇది కూడా పార్టీలో కొందరికి నచ్చడం లేదు.కారణాలతోనే ఆయన మౌనంగా ఉంటున్నా రన్న చర్చలు స్టార్ట్ అయ్యాయి. ఇది నిజమే అయితే.. ఖచ్చితంగా అచ్చెన్న తనను తాను పరిశీలించుకుని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనే చెప్పాలి

# విజయవంతంగా టీకా పంపిణీ


కాకినాడ గ్రామ, వార్డు సచివాలయాలు; వాలం టీర్ వ్యవస్థ క్రియాశీల భాగస్వామ్యం తో తూర్పు గోదావరి జిల్లాలో టీకా పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని కలెక్టర్ డి.మురళీధ ర్రెడ్డి పేర్కొన్నారు. కాకినాడ రమణయ్యపేటలోని నగరపాలక సంస్థ ఉన్నతపాఠశాలలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. కోవిడ్ వైరస్ వ్యాప్తి, వేసవి నేపథ్యంలో కేంద్రంలో చేసిన ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారుల అర్హత వివరాల తనిఖీ ప్రక్రియతో పాటు వ్యాక్సినేషన్, అబ్జర్వేషన్ గదులను పరిశీలించారు. అక్కడి లబ్ధిదారులతో మాట్లాడి, స్లిప్పు ఎవరు ఇచ్చారో తెలుసుకున్నారు. మొదటి డోసు వేయించుకున్న తేదీని ఆధారంగా చేసుకొని వాలంటీర్లే ఇంటికి వచ్చి రెండో డోసు వేసేందుకు స్లిప్పు అందించినట్లు లబ్ధిదారులు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు ముందే స్లిప్పు అందించే విధానం సత్ఫలితాలు ఇస్తోందని, ఈ ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం రెండో డోసు పంపిణీ జరుగుతోందని, వచ్చే నెల మొదటి నుంచి లబ్ధిదారులకు మొదటి డోసు పంపిణీ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వ్యాక్సినేషన్ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# కోవిడ్ వైద్యశాల ను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు.పుంగనూరు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కోవిడ్ ఆసుపత్రిగా మార్చిన నేపథ్యంలో గౌ. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి, గౌ. చిత్తూరు పార్ల మెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప, గౌ.తంబళ్లపల్లి శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,జిల్లా కలె క్టర్ యం.హరి నారా యణన్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ట్రాయే జ్ సెంటర్ ని ప్రారంభిం చారు.. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలె క్టర్లు (అభివృద్ధిడ సంక్షే మం) వి. వీర బ్రహ్మం, ఎన్.రాజశేఖర్, మదన పల్లె సబ్ కలెక్టర్ జాహ్నా వి,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు... అనంతరం ఆసుపత్రి ఆవరణనీ లో ఏర్పాటు చేసిన సమా వేశంలో భాగంగా కోవిడ్ నియంత్రణకు జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సమీక్ష నిర్వ హించారు.

# అనంతలో బ్లాక్ ఫంగస కలకలం...

అనంతపురం గుంతకల్ రైల్వే ఆసుపత్రి యందు గత సంవత్సరం కాలం నుండి 400 మంది కరోనా వైద్యం అందించామని వారిలో తొలిసారిగా ఇద్దరికీ బ్లాక్ ఫంగస్ సోకినట్లు గుంతకల్ రైల్వే హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఎండి నాయక్ గారు తెలిపారుతిరుపతి యందు 250 మందికి కోవిడ్ చికిత్స అందించామని వారిలో 77 సంవత్సరాల వయస్సు గల వ్యక్తికి బ్లాక్ ఫంగస్ వ్యాధి సోకి చనిపోయినట్లు తెలిపారు గుంతకల్ లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉద్యోగస్తులకు కరోనా సోకి న తర్వాత వారికి బ్లాక్ ఫంగస్ వ్యాధి లక్షణాలు బయట పడ్డాయి అన్నారు వారిని పరిశీలించగా తొలిదశలో కంటి వాపు, దవడలు వాపు పంటి నొప్పి తో బాధపడుతూ నోటి భాగంలో నల్లగా ఉండడం గమనించి వైద్య పరీక్షలు నిర్వహించగా బ్లాక్ ఫంగస్ గా నిర్ధారించినట్లు డాక్టర్ తెలిపారు బ్లాక్ ఫంగస్ కు ప్రజలు భయపడవలసిన అవసరం లేదని కేవలం నోటిని శుభ్రంగా ఉంచుకోవాలని మరియు డయాబెటిస్ను కంట్రోల్ లో పెట్టుకొని మరియు బాడీ లో ఇమ్యూనిటీ పవర్ ను పెంచుకుంటే సరిపోతుందని వారు తెలిపారు బ్లాక్ ఫంగస్ సోకిన వారు బాడీలో యుమినిటీ పెంచుకొని ప్రోటీన్ డైట్ ను మరియు ఫ్లూయిడ్స్ ను తీసుకుంటే బ్లాక్ ఫంగస్ ను అరికట్టాలని వారు తెలిపారు. ఈ వ్యాధి సోకిన వారికి ఇక్కడ సరైన మందులు లేకపోవడంతో వారిని కర్నూల్ గవర్నమెంట్ హాస్పటల్ కు మరియు రైల్వే కు సంబంధించిన అనంతపూర్ లో సవేరా కు పంపించడం జరిగిందని తెలియజేశారు



# చెరువు కట్టకు మరమ్మత్తులు చేస్తాం...

**ఏఈ చంద్రశేఖర్**

తుగ్గలి ( విభారె) మండలంలోని చెరువు కట్టలకు మరమ్మతులు చేసి పటిష్టంగా తీర్చిదిద్దుతామని నీటిపారుదల శాఖ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలోని చేరువుకట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎండా చౌడప్ప గతంలో కురిసిన భారీ వర్షాలకు చెరువుకు గండి పడిన విషయాన్ని గుర్తుచేశారు. గండిపడి చెరువు నీరు వృధాగా పోతున్నా ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే లోపు చెరువుకు పడిన గండిని పూడ్చి, చెరువు కట్టను పటిష్ట పరచాలని సర్పంచ్ ఏ. ఈ కు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేరువు కట్టను పరిశీలించడం జరిగిందని, చేరువుకట్ట భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, మహేష్, ప్రతాప్ యాదవ్, నాగరాజు, వీరేంద్ర, లక్ష్మన్న, రఫీ, రాజు, గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి నిరాశ మిగిల్చిన రాష్ట్ర బడ్జెట్

**- ఎం ఎస్ వై నాగ మధు యాదవ్**

ఎమ్మిగనూరు( విభారె) ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ విద్యారంగాన్నికి, నిరుద్యోగులకు బడ్జెట్ నిరాశపరిచిందని. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్ శుక్రవారం మాట్లాడుతూ తెలిపారు. ఉన్నత విద్యకు రాష్ట్ర బడ్జెట్ మొండిచేయి చూపింది అన్నారు. విద్యా శాఖకు గత సం। కన్న తక్కువ ఇచ్చిందని ,ఈసారీ అదనంగా 5.5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం జరిగిందని ప్రభుత్వం వీరికి అనుగుణంగా విడుదల చేయలేదని తెలిపారు. నిరుద్యోగులకు అనుగుణంగా కొత్త నోటిఫికేషన్ల అంశాలు లేకపోవడం, ఉపాధ్యాయ పోస్టుల మంజూరు, డిఎస్సీ నిర్వహణ, నియామకాల ప్రస్తావన బడ్జెట్లో లేదన్నారు. కరోన తో మృతి చెందిన కుటుంబాలను కు ఆదుకునేందుకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి యూనివర్సిటీకి 200 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు

## జొన్నగిరిలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన వైకాపా నాయకులు

తుగ్గలి ( విభారె) దివంగత నేత,వైకాపా నాయకులు,పత్తికొండ నియోజకవర్గ ఇంఛార్జ్ చేరుకులపాడు నారాయణ రెడ్డి నాల్గవ వర్ధంతి సందర్భంగా వైకాపా నాయకులు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గుంత దేవీ,విద్యా కమిటీ చైర్మన్ రఘు దంపతులు,స్థానిక వైకాపా నాయకులు ప్రతాప్ రెడ్డి,అద్దంకి ఎర్ర నాగప్ప, తెరప్ప లు నారాయణ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పడ్డ తీవ్ర నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసి,పరిష్కరించిన ఘనత నారాయణ రెడ్డి కే దక్కిందని తెలిపారు. గ్రామానికి ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరెవ్వరూ చేయలేదని కొనియాడారు. గ్రామానికి చెందిన పలువురు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రతియేటా ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న జొన్నగిరి వైకాపా నాయకులు లోకనాథ్ రెడ్డి, పలువురు వైకాపా నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో రోగులకు పేదలకు అన్నదానం

నెల్లూరు బిజెపి మహిళా మోర్చా నెల్లూరు జిల్లా వారు శుక్రవారం పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగానేకొండాయపాలెం గేట్ సెంటర్లో రోజు వారీ కూలీ పనులు చేసుకుంటూ కూలీ దొరక్క ఎదురు చూస్తున్నటువంటి వారికి అల్పాహారాన్ని అందించారు. గవర్నమెంట్ హాస్పిటల్లో అవుట్ పేషెంట్స్ బ్లాక్ ముందు ఉన్న రోగులకు,మరియు వారి సహాయకులకు కూడా శ్రీ సత్యసాయిఅక్షయ సేవా ట్రస్ట్ విభాగంలో టి. వి . సుబ్బారావు వారికుటుంబ సభ్యుల( చెన్నై)సౌజన్యంతో మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు , ఉపాధ్యక్షుడు సురేంద్ర రెడ్డి .మహిళా మోర్చా అధ్యక్షురాలు ,నిర్మలా కిశోర్ పిలుపు తో , బిజెపి జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్ అధ్యక్షత లో మహిళా మోర్చా అధ్యక్షురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టారు.


## పోలీస్ స్టేషన్లో ప్రేమజంట ఆత్మహత్య యత్నం

ఎమ్మిగనూరు ( విభారె) ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రేమజంట ఆత్మహత్య యత్నం చేశారు. ఆస్పరి మం.,బన్నూర్ కు చెందిన గాయత్రి, సురేష్ ఇద్దరు మైనర్లు ఇద్దరు ప్రేమించుకున్నారు. సురేష్ ఇంటర్ చదవగా గాయత్రి ఏమి చదువుకోలేదు. ప్రేమ ముదరడంతో18వతేదీగ్రామంనుండి పారిపోయి శ్రీశైలంలో వివాహం చేసుకొన్నారు. అనంతరం రక్షణ కోరుతూ ఎమ్మిగనూర్ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఇద్దరు మైనర్లు కావడంతో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. తమను విడదీస్తారన్న అనుమానం కలగడంతో ఈరోజు తెల్లవారుజామున తమ దగ్గర ఉన్న శానిటైజర్ తాగి ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన పోలీసులు హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉంది. ప్రమాదం లేదని తెలుస్తోంది. ఆస్పత్రిలో మీడియా కవరేజ్ ను పోలీసులు అడ్డుకున్నారు.

## కరోనా బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ చేసిన ములుగు ఎమ్మెల్యే

వెంకటాపూర్ మే 21వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామములోని ఎస్సీ కాలనీకి చెందిన 25 కుటుంబాలతో పాటు కరోనా బాధిత కుటుంబాలకు శుక్రవారం రోజున నిత్యవసర సరుకులు బియ్యం. పప్పు కూరగాయలు అందించిన ములుగు ఎమ్మెల్యే సీతక్కఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి,కిసాన్ యూత్ కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు బానో త్రవి చందర్మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,చేన్నోజూసూర్యనారాయణ, వర్కింగ్కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేశ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటో త్ గణేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు ఎలవేని రవి,యూత్ అధ్యక్షులు అల్లం రాజు,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సల్పలరవి,ఎస్టీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు గంప కుమార్,మాజీ సర్పంచ్ పొలం తిరుపతి,ఆత్మ డైరెక్టర్ ఆకు తోట చంద్రమౌళి,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు,గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కృష్ణ,పిరాల మల్లేష్కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి చక్రపు రాజు,మేడం రమణ కర్, పాల్గొన్నారు

# కరోనా వ్యాక్సిన్ తీసుకునే ముందు మరియు ఆ తరువాత మీరు ఏ ఆహారాలు తినాలో మీకు తెలుసా?



కరోనా వైరస్ రెండవ తరంగంతో దేశం తీవ్రంగా దెబ్బతింటుంది. పరిస్థితిని ఎదుర్కోవటానికి, దేశం మొత్తంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లాక్ డౌన్ ప్రకటించడమే కాకుండా, మూడవ దశ టీకాను పూర్తిస్థాయిలో ప్రారంభించింది. 18 ఏళ్లు పైబడిన వారితో సహా చాలా మందికి ప్రతిరోజూ టీకాలు వేస్తారు. కానీ టీకాతో, దాని దుష్ప్రభావాల భయం ప్రజలలో చాలా ఎక్కువగా ఉంది. ఒకరు సరిగ్గా తిని, వారి ఆరోగ్య సంరక్షణ ప్రదాత(డాక్టర్లు) సిఫారసు చేసిన వాటిని అనుసరిస్తే ఈ దుష్ప్రభావాలను సులభంగా నిర్వహించవచ్చు. సరైన ఆహారాన్ని తినడం వల్ల పెద్ద ఎత్తున ఎలాంటి దుష్ప్రభావాలు రాకుండా ఉంటాయి. ఈ వ్యాసంలో మీరు పోషకాహార నిపుణుడు సిఫారసు చేసినట్లు కోవిడ్ -19 వ్యాక్సిన్ తీసుకునే ముందు మరియు తరువాత తీసుకోవలసిన ముఖ్యమైన ఆహారాలను జాబితా ఈ క్రింది విధంగా ఉంది. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది పసుపు రంగును ఇస్తుంది. అధ్వాన్నంగా ఉన్న పరిస్థితులకు చికిత్స చేయడం మంచిది. ఇది ఒత్తిడి నిరోధక ఆహారం ఎందుకంటే ఇది మెదడును ఒత్తిడి నుండి ఉపశమనం చేస్తుంది మరియు రక్షిస్తుంది. టీకాలు వేయడానికి ముందు తప్పనిసరిగా వసువు తీసుకోండి. మీరు వేర్వేరు కూరలలో లేదా పాలతో తినవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచడంలో మరియు ఉత్తమమైన గౌట్ సూక్ష్మజీవులకు ఆహారం ఇవ్వడంలో వెల్లుల్లి అదుతేలు చేస్తుంది. పౌండ్ ప్రోబయోటిక్స్ నిండి ఉంది, ఇది గౌట్ లోని సూక్ష్మ జీవులకు ఆహారం ఇస్తుంది. అధిక రక్తపోటు, కొరోనరీ హార్ట్ డిసీజ్ మరియు ఊపిరితిత్తుల ఇనొక్షన్ వంటి వ్యాధులను నియంత్రించడానికి అల్లం సహాయపడుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి ఏదైనా ఒత్తిడిని ఎదుర్కోవటానికి టీకాలు వేసే ముందు అల్లం తీసుకోవాలి. కూరగాయలు మన రోజువారీ ఆహారంలో ముఖ్యమైన భాగం. ఆకుపచ్చ కూరగాయలలో పోషకాలు, ఖనిజాలు మరియు ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో కాల్షియం మరియు ఖనిజాలు అధికంగా ఉంటాయి. చికాకును ఎదుర్కోవటానికి కాలే, పాలకూర మరియు బ్రోకలీ వంటి కూరగాయలను మీ ఆహారంలో చేర్చడానికి ప్రయత్నించండి. పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు మరియు మొక్కల సింథటిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. పండ్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడే ముఖ్యమైన ఆహారాలు. బ్లూబెర్రీస్ కణాల బలగాలు మరియు ఫైటో ఫ్లేవనాయిడ్లతో లోడ్ చేయబడతాయి. వీటిలో పొటాషియం మరియు విటమిన్ సి అధికంగా ఉంటాయి మరియు సిరోటోనిన్ స్థాయిని పెంచడానికి సహాయపడతాయి. మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి, మీ గట్ జాగ్రత్త తీసుకోవడం చాలా ముఖ్యం. మీ గౌట్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు మిశ్రమ కూరగాయల సూప్ లేదా చికెన్ సూప్ తయారు చేసి తినండి. డార్క్ చాక్లెట్ అదనపు పదార్థాలతో నిండి ఉంటుంది, అది మీ మానసిక స్థితిని తక్షణమే పెంచుతుంది మరియు మీకు శక్తిని ఇస్తుంది. డార్క్ చాక్లెట్ మీ శ్రేయస్సును మెరుగుపరుస్తుందని మరియు కొరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి మరియు టీకాలు వేసిన తరువాత వాటిని నివారించాలి. వర్జిన్ ఆలివ్ ఆయిల్ డయాబెటిస్ మరియు న్యూరోలాజికల్ వ్యాధులను నివారించడంలో అదుతేలు చేస్తుంది. ఆలివ్ నూనెలోని అసంతృప్త కొవ్వు సి-ప్రతిస్పందించే ప్రోటీన్ వంటి మండే గుర్తులను తగ్గిస్తుంది. బ్రోకలీ తినడం వల్ల శరీరంలోని కొవ్వు పరిమాణాన్ని తగ్గించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆకుపచ్చ ఆకు కూరలు కొరోనరీ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మీరు ఉడికించిన లేదా ఫ్రై చేసి తినవచ్చు.

## జడేజా పేసర్ అయితే బాగుండు.. మాకు చాన్స్ వచ్చేది

ముంబై: టీమిండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజా మీడియం పేసర్ అయి ఉంటే నాకు, కుల్దీప్కు జట్టుకు ఆడే అవకాశాలు ఎక్కువగా ఉండేవని స్పిన్నర్ యజ్వేంద్ర చహల్ పేర్కొన్నాడు. డబ్ల్యూటీసీ ఫైనల్తో పాటు ఇంగ్లండ్తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్కు కుల్దీప్, చహల్లు ఎంపిక కాలేదు. ఈ నేపథ్యంలో చహల్ స్పోర్ట్స్ టాక్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చాడు. నేను, కుల్దీప్ ఆడిన సందర్భాల్లో జట్టులో హార్ధిక్ పాండ్యా ఉండేవాడు. అతను ఆల్రౌండర్గా జట్టులో చోటు సంపాదిస్తే.. మేమిద్దరం స్పెషలిస్టు స్పిన్నర్లుగా ఉన్నాం. కానీ 2018లో హార్దిక్ గాయంతో జట్టుకు దూరమవడం.. జడేజా వన్డే జట్టులోకి మళ్లీ ఆల్రౌండర్గా రావడం జరిగింది. జట్టుకు కీలకమైన ఏడో స్థానంలో అతను బ్యాటింగ్ చేయగల సమర్థుడు. అయితే అతని రాకను నేను తప్పుబట్టలేదు. జడేజా స్పిన్నర్ అవ్వడం మా దురదృష్టం. పాండ్యా లాగా అతను మీడియం పేసర్ అయి ఉండే మాకు ఎక్కువ అవకాశాలు వచ్చేవి. జడేజా స్పిన్ ఆల్రౌండర్ కావడంతో ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్ అవసరం పడేది. దాంతో నాకు, కుల్దీప్ యాదవ్కు మధ్య పోటీ ఉండేది. 2017 చాంపియన్స్ ట్రోఫీ తర్వాత మేమిద్దరం స్పిన్ బౌలింగ్ విభాగాన్ని నడిపించేవాళ్లం. ఇద్దరం 50-50 శాతంగా మ్యాచ్లు ఆడేవాళ్లం. ఉదాహరణకు ఐదు వన్డేల సిరీస్ తీసుకుంటే.. ఒకసారి కుల్దీప్ మూడు వన్డేలు ఆడితే.. నేను రెండు మ్యాచ్లు ఆడేవాడిని. హార్దిక్ ఉన్నంతవరకు అతను ఆల్రౌండర్ కోటాలో ఏడో స్థానంలో రావడంతో.. మాకు ఎక్కువ అవకాశాలు వచ్చాయి. జడేజా వచ్చాకా ఆ పరిస్థితి మారిపోయింది. అయినా ఏదైనా టీం డిమాండ్ మేరకే నడుచుకోవాలి

# ఆర్.ఆర్.ఆర్ షూట్ లేటెస్ట్ అప్డేట్..!




కరోనా సెకండ్ వేవ్ విజృంభనతో పెద్ద సినిమాల షూటింగ్స్ అన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పరిస్థితులు చక్కబడి ఎప్పుడు షూటింగ్ మొదలవుతుందో.. అది ఎలా విడుదలవుతుందో చెప్పలేకున్నారు. ఈ ఎఫెక్ట్ ఎక్కువగా పడిన సినిమాలో ‹ఆర్.ఆర్.ఆర్› ఒకటి. దర్శకధీరుడు రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ - రామ్ చరణ్ లు హీరోలుగా నటిస్తున్నారు. కోవిడ్ నేపథ్యంలో ఈ సినిమా మరింత లేట్ అవుతోంది. నిజానికి === చిత్రాన్ని 2020 జూలై 30న విడుదల చేస్తామని అప్పట్లో మీడియా ముఖంగా ప్రకటించారు. షూటింగ్ లేట్ అవుతుండటంతో అది కాస్తా దసరాకి షిఫ్ట్ అయిందన్నారు. ఇదే క్రమంలో కరోనా కారణంగా చిత్రీకరణ మిగిలి ఉండటంతో 2021 జనవరి 8కి విడుదల వాయిదా వేశారు. పరిస్థితులు అనుకూలించకపోవడంతో చివరకు ఈ ఏడాది దసరా కానుకగా అక్టోబర్ 13న రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. అయితే ఇప్పుడు సెకండ్ వేవ్ ప్రభావంతో చెప్పిన తేదీకి విడుదల చేసే అవకాశాలు లేవని అర్థం అవుతోంది. అయితే రిలీజ్ ఎప్పుడనేది క్లారిటీ లేనప్పటికీ.. ‹ఆర్.ఆర్.ఆర్› షూటింగ్ దాదాపుగా పూర్తయిందని తెలుస్తోంది. ఇంకో మూడు నాలుగు రోజులు ప్యాచ్ వర్క్ చిత్రీకరణ జరిపితే టాకీ పార్ట్ మొత్తం కంప్లీట్ అయిపోతుందట. అలానే ఓ మూడు పాటల షూటింగ్ కూడా బ్యాలెన్స్ ఉందని తెలుస్తోంది. ఇందులో ఒకటి రామ్ చరణ్ - ఆలియా భట్ లపై చిత్రీకరించాల్సి ఉండగా.. దీని కోసం ఇప్పటికే సెట్ రెడీగా ఉందని సమాచారం. మరొక సాంగ్ సినిమా నేపథ్యాన్ని వివరించేదిగా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారట. ఎన్టీఆర్ కు కరోనా సోకకుండా ఉండి.. లాక్ డౌన్ పెట్టకుండా ఉంటే ఈపాటికే బ్యాలన్స్ షూట్ దాదాపుగా కంప్లీట్ చేసేవారని తెలుస్తోంది. సారథి స్టూడియో మరియు అన్నపూర్ణ స్టూడియోలోనూ ఇప్పటికే నిర్మించిన సెట్స్ లో ఈ షూటింగ్ తిరిగి ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయట. లాక్ డౌన్ ఎత్తేసిన వెంటనే ‹ఆర్.ఆర్.ఆర్› షూటింగ్ కార్యక్రమాలు మొదలవుతాయని సినీ వర్గాలు చెబుతున్నాయి.

# బంగార్రాజులో పాయల్ హాట్ హాట్ ఐటమ్?



పాయల్ రాజ్ పుత్ పేరు చెబితే చాలు నీరసంతో ఉన్న కుర్రాళ్లలో చెరుకు రసం తాగినంత చైతన్యం వస్తుంది. నిరాశలో కొట్టుకుంటున్న మనసులు మంచాల మీద నుంచి లేచి ఉత్సాహంతో ఉరకలు వేస్తాయి. పాయల్ పడుచుదనంలో అంతటి శక్తి ఉంది .. ఆమె గ్లామర్ కి అంతటి సత్తా ఉంది. పాయల్ మంచి పొడగరి .. అందాలను బంధించడానికి ఆమె పెద్దగా ఒప్పుకోదు. అందువలన ఆమెపై రొమాంటిక్ సీన్స్ అద్భుతంగా పండుతాయి. పట్నం పిల్లలా అందంగా కనిపించడం .. పల్లె పిల్లలా ఆకర్షణీయంగా అనిపించడం పాయల్ ప్రత్యేకత. పాయల్ చూపును .. ఆ చూపుల్లోని కైపును మరిచిపోవడం కుర్రాళ్లవల్ల కాదు. ఆ మత్తు చూపులపై ఎలాంటి మాత్రలు పనిచేయవు. పాయల్ సొగసుల సందడి .. ఆ నెమలి నడకలు .. హంస వయ్యారాలు చూసినవాళ్లు ఈ అమ్మాయి ఐటమ్ సాంగ్ చేస్తే అదిరిపోతుందని అనుకున్నారు. అంతే .. ‹సీత› సినిమాలో ఆమె ఐటమ్ చేసేసింది. ‹బుల్లెట్టుమీదొచ్చే బుల్ రెడ్డి .. › అంటూ ఆమె చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. మళ్లీ ఇప్పుడు ఆమె మరోసారి ఐటమ్ సాంగ్ లో రెచ్చిపోనుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. నాగార్జున కథానాయకుడిగా కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ‹బంగార్రాజు› రూపొందనుంది. వచ్చే నెలలో ఈ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లే ఆలోచన చేస్తున్నారు. ఈ సినిమాలో పాయల్ తో ఒక ఐటమ్ చేయించాలనుకుంటున్నారట. గ్రామీణ నేపథ్యంలో సాగే కథ కావడం వలన ఆమె లుక్ కరెక్ట్ గా సెట్ అవుతుందని అనుకుంటున్నారట. అదే జరిగితే పాయల్ చిందులు .. కుర్రాళ్లకు మరోసారి విందులే చేయనుంది.

# కల్యాణ్ దేవ్ తో ‹ఉప్పెన› డైరెక్టర్?

చిరంజీవి చిన్నల్లుడు కల్యాణ్ దేవ్ .. ‹విజేత› సినిమా ద్వారా తెలుగు తెరకి పరిచయమయ్యాడు. ఆ సినిమా కథాకథనాలు అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. కానీ కుర్రాడి కటౌట్ బాగుంది .. కంటెంట్ ఉన్నవాడేనని ప్రేక్షకులు అనుకున్నారు. ఆ తరువాత నటన విషయంలో మరింతగా మెరుగులు దిద్దుకుని ‹సూపర్ మచ్చి› సినిమాతో రంగంలోకి దిగాడు. ఇక ఈ సినిమా విడుదలకి సరైన సమయం చూస్తుండగానే కరోనా కారణంగా గ్యాప్ పెరిగిపోతూ వచ్చింది. ఈ లోగానే కల్యాణ్ దేవ్ .. ‹కిన్నెరసాని› అనే ప్రాజెక్టును పట్టాలెక్కించాడు. ‹కిన్నెరసాని› సినిమాకి రమణతేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ‹అశ్వద్ధామ› తరువాత రమణతేజ చేస్తున్న సినిమా ఇది. రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ సినిమా కూడా ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. మరో ప్రాజెక్టు చర్చల దశలో ఉన్నట్టుగా చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే కల్యాణ్ దేవ్ .. ‹ఉప్పెన› దర్శకుడు బుచ్చిబాబు కాంబినేషన్లో సినిమా చేయనున్నట్టుగా ఒక వార్త షికారు చేస్తోంది. అందుకు సంబంధించిన మాటలు నడుస్తున్నాయని అంటున్నారు. బుచ్చిబాబు ఇటీవల తెరకెక్కించిన ‹ఉప్పెన› సినిమా సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఈ ప్రేమకథా చిత్రం యూత్ నుంచి అనూహ్యమైన రెస్పాన్స్ ను రాబట్టింది. వసూళ్ల పరంగా కొత్త రికార్డులు సృష్టించింది. ఒకే ఒక్క సినిమాతో వైష్ణవ్ తేజ్ కి మంచి గుర్తింపు వచ్చేసింది. దాంతో ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో చేయడానికి కల్యాణ్ దేవ్ ఉత్సాహపడుతున్నాడని అంటున్నారు. మెగా ఫ్యామిలీతో బుచ్చిబాబుకు మంచి సాన్నిహిత్యం ఏర్పడింది కనుక ఈ కాంబినేషన్ సెట్ అయ్యే అవకాశాలు ఉన్నాయనే చెప్పుకుంటున్నారు.



# తరగని గ్లామర్ తో జోరు పెంచుతున్న ఖడ్గం సంగీత !

సంగీత పేరు వినగానే ‹ఖడ్గం› సినిమాలో ‹ఒకే ఒక్క ఛాన్స్ ప్లీజ్› అంటూ సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగే పల్లెటూరి పిల్ల పాత్ర కళ్ల ముందు కదలాడుతుంది. అమాయకంగా కనిపించే సీతాలక్ష్మి పాత్రకి సంగీత జీవం పోసింది. అంతకుముందు సంగీత ఒకటి రెండు సినిమాల్లో చేసినప్పటికీ ‹ఖడ్గం› సినిమాతోనే ఆమె అందరి దృష్టిలో పడింది. ఈ సినిమాతోనే ఆమె కెరియర్ మలుపు తిరిగింది. ఇక అక్కడి నుంచి తెలుగులో ఆమె అవకాశాల కోసం వెతుక్కోలేదు. ఆమె ఆసక్తిని చూపుతున్నంత వరకూ అవకాశాలు వస్తూనే ఉన్నాయి. ‹ఈ అబ్బాయి చాలా మంచోడు› .. ‹సంక్రాంతి› వంటి సినిమాలు సంగీతలోని నటిని పూర్తిస్థాయిలో ఆవిష్కరించాయి. మంచి ఎత్తు .. చక్కని రంగు .. అందుకు తగిన ఆకర్షణీయమైన రూపంతో సంగీత ఆకట్టుకుంది. అప్పట్లో ఆమెను అభిమానించేవారు .. ఆరాధించేవారి సంఖ్య ఎక్కువే. అలాంటి సంగీత 2010 తరువాత తమిళ సినిమాలు ఎక్కువగా చేస్తూ వెళ్లింది. ఈ గ్యాప్ లో ఆమె ఒక్క తెలుగు సినిమా కూడా చేయకపోవడం విశేషం. మళ్లీ ప్రేక్షకులు ఆమెను తెరపై చూసింది ‹సరిలేరు నీకెవ్వరు› సినిమాలోనే. ఈ సినిమాతోనే విజయశాంతి రీ ఎంట్రీ ఇవ్వడంతో అందరి దృష్టి అటువైపే వెళ్లింది. కానీ సంగీత కూడా చాలా కాలం తరువాత ఈ సినిమాలో కనిపించింది. రావు రమేశ్ భార్య పాత్రలో ఆమె ప్రేక్షకులను నవ్వించింది. సంగీతలో గ్లామర్ ఎంత మాత్రం తగ్గకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అందువల్లే ఇప్పుడు ఆమెకి వరుసగా అవకాశాలు వస్తున్నాయని అంటున్నారు. ‹ఆచార్య› సినిమాలోనూ ఆమె ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనుంది. మరో రెండు మూడు ప్రాజెక్టులలో ఆమె పేరు వినిపిస్తోంది. చూస్తుంటే సంగీత తన జోరు పెంచుతున్నట్టే అనిపిస్తోంది.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**